ఆదిలాబాద్, హైదరాబాద్

మంగళవారం, 9 డిసెంబర్ 2025

సంపుటి: 18 సంచిక: 274

పేజీలు: 12 వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



TELANGANA RISING GLOBAL SUMMIT

COME, JOIN THE RISE!




# సంపాదకీయం

## ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడుతున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్ధరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదలచుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

## అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సమ్మిట్ వేదిక అయిన ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేట పూర్తిగా భద్రతా వలయంలో వెళ్లింది. దేశ, విదేశాలకు చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, దిగ్గజ పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండటంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో మీర్‌ఖాన్‌పేట వచ్చే మార్గాల్లో సోమ, మంగళవారాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, సాధారణ ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. ప్రధానంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-765)లో వీడియోకాన్ జంక్షన్ నుంచి తుక్కుగూడ, నెహ్రూ ఔటర్ రోటరీ (ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ నంబర్-14), హర్షాగూడ, మహేశ్వరం గేట్, కొత్తూర్ క్రాస్ రోడ్స్, పవర్ గ్రిడ్ జంక్షన్ మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. కొత్తూర్ క్రాస్ రోడ్స్ నుంచి పెద్ద గోల్కొండ, ఓఆర్‌ఆర్ ఎగ్జిట్-15 మధ్య ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. ఔటర్ నుంచి ఎన్‌హెచ్-765 మీదుగా వచ్చే భారీ వాహనాలు తుక్కుగూడ ఔటర్ (ఎగ్జిట్ నంబర్-14) వద్ద కాకుండా పెద్ద గోల్కొండ, ఓఆర్‌ఆర్ (ఎగ్జిట్15) వద్ద మళ్లింపులు తీసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, బెటాలియన్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఏఆర్, స్పెషల్ పార్టీ తదితర విభాగాల నుంచి మొత్తం 6 వేల మంది సిబ్బందిని మోహరించా మని, వీరంతా రెండ్రోజులపాటు బందోబస్తు విధుల్లో ఉంటారని ప్రకటించారు. మొత్తం ఆరు అంచెల భద్రత నడుమ ఈ కార్యక్రమం జరుగుతుందని, సమ్మిట్ ప్రధాన వేదిక వద్ద ముగ్గురు అడిషనల్ డీజీలు, ఐదుగురు ఐజీపీలు, 10 మంది ఐపీఎస్‌లు, 170 మంది యువ పోలీస్ అధికారులు, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సాంకేతికతలో నిపుణులైన డీసీపీ స్థాయి సిబ్బంది భద్రతను పర్యవేక్షిస్తారని వివరించారు. పార్కింగ్ మేనేజ్‌మెంట్‌కు డీసీపీ స్థాయి అధికారులను నియమించామని, సభాప్రాంగణానికి వచ్చే వీవీఐపీల భద్రత కోసం స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, ఈవెంట్ సెక్యూరిటీ టీమ్‌లు ఉంటాయని తెలిపారు. వేదికతోపాటు వీవీఐపీలు వచ్చే మార్గాలు, పారింగ్ జోన్లలో 115 నైట్-విజన్, పీటీజెడ్ కెమెరాలు అమర్చామని, ఇవి ప్రధాన కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై ఉంటాయని పేర్కొన్నారు. టాఫిక్, భద్రత, సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించేందుకు 10 డ్రోన్ బృందాలను మోహరించినట్టు తెలిపారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో హైదరాబాద్ బెంగళూరు నగరం పోటీపడుతోందని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలూ ప్రపంచంతో పోటీపడుతున్నాయన్నారు. ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. తర్వాత తరానికి ఏం కావాలో ఈ ప్రభుత్వం ఆలోచించిందని అన్నారు. తెలంగాణ, సౌత్ ఇండియా అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందన్నారు. దేశ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం కలిగి ఉంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటా కలిగి ఉంది. కాలిఫోర్నియా వంటి నగరాల్లో 13 లక్షల భారత ఇంజినీర్లు పని చేస్తున్నారని శివకుమార్ తెలిపారు.

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

మొదటిపేజీ తరువాయి..

అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు. ఈ వైఫల్యానికి ఏఎంఎస్‌ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.



మొదటిపేజీ తరువాయి..

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్

## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని



ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు చేసుకుంది. సోమవారం ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళవారం ఐటీ, వినోదం సెక్టార్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. తొలిరోజు జరిగిన సమ్మిట్ కు రెండు వందల మంది విదేశి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ కు దేశ ,విదేశాల నుంచి నాలుగు వేల మంది హాజరవుతారని అంచనా. తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలన్నదే తమ ఆశయమని సిఎం స్పష్టం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇదిలావుంటే ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వయంగా ఆయన కారు నడిపారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆదిలావుంటే తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు.

**CHANGE OF NAME**

I, RAQIUDDIN S/O SYED MOHIUDDIN (old name) born on 20-06-1974 at Adilabad earlier was Holding Passport No. J6324715 DT: 15-07-2011 hereby changing my Name and henceforth in future I would be known as SYED RAQUIDDIN S/O SYED MOHIUDDIN (new name) H.No. 3-3-405, Brahmanwada, Adilabad -504001 Telangana State.

DECLARANT.
SYED RAQUIDDIN
S/O SYED MOHIUDDIN

Place: Adilabad
Date: 04-12-2025

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 9 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 274 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

**రాజ్యసభలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్**

న్యూఢిల్లీ,డిసెంబర్8(ప్రజాజ్యోతి): ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు

మిగతా1 2లో..

## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**

హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన

మిగతా 2లో..





# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపేబుల్

- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమి మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం
- అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవం

హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమిగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉ ండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా

మిగతా 2లో..

## అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ
- ఆ దిశగా ఎదగాలని గవర్నర్ జిష్ణుదేవ్ ఆకాంక్ష
- బెంగుళూరుతో పోటీ పడుతున్న హైదరాబాద్
- తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో డీకే ప్రశంసలు
- రెండు రోజులపాటు ట్రాఫిక్ మళ్లింపు
- సమ్మిట్ చుట్టూ భారీగా బందోబస్త్ ఏర్పాటు

హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు.

మిగతా 2లో..

## హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం**

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్8 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా,

మిగతా 12లో..

## రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

- ఫ్యూచర్ సిటీలో వంతారా జూపార్క్ ఏర్పాటు
- ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం
- విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం
- ఫ్యూచర్ సిటీ ఆలోచన అభినందనీయం
- సిఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ వెల్లడి
- ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు

హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): రాష్ట్ర ఖ్యాతిని ఘనంగా చాటేలా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ, ఆర్థిక సదస్సు కోసం దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. రేపటి సమిట్ కోసం ఇంకా పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలి వస్తున్నారు. . భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఈ సమిట్ లో అంచనా కు మించి

మిగతా 2లో..

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా

# వందేమాతరం

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
- అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది
- బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ
- వందేమాత్రం 150ఏళ్ల ప్రస్థానంపై లోక్‌సభలో మోడీ



న్యూఢిల్లీ,డిసెంబర్8(ప్రజాజ్యోతి): దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు.

మిగతా 12లో..

## సిద్దరామయ్య ఎన్నికపై సవాల్

**నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ,డిసెంబర్8(ప్రజాజ్యోతి): కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

మిగతా 12లో..

## మావోయిస్టులకు మరో దెబ్బ

**కీలక నేత రాంధెర్‌తో పాటు పలువురు లొంగుబాటు**

రాయ్‌పూర్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కీలక నాయకుడు, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ

మిగతా 12లో..

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

## అబద్దాలే ఆయన శ్వాసగా పాలన

## రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

## రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ?

## రెండేళ్ల పాలనపై హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్8(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు

మిగతా 12లో..

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి (ప్రతినిధి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడతలో భాగంగా నిర్వహిస్తున్న పోస్టల్.బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు. సోమవారం పెద్దమందడి, ఖిల్లా గణపురం మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి, ఏర్పాట్లు, సిబ్బంది విధులు, పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలన్నారు. ఫారం%-%14 దరఖాస్తు చేసుకున్న ప్రతి ఉద్యోగి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





గద్వాల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి (ప్రతినిధి): ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం)లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సోమవారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల 3వ, విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



గద్వాల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి (ప్రతినిధి): 3వ,సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.సోమవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి మూడవ విడత పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఇటిక్యాల, ఎర్రవల్లి, అలంపూర్, మానోపాడ్, ఉండవెల్లి (5) మండలాల్లో నిర్వహించనున్న రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 700 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిలో విధులు నిర్వర్తించడానికి పీఓలు 700, ఓపీఓలు 859 సిబ్బంది మొత్తం1,559 మందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కో మండలానికి సంబంధించిన గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బందికి శిక్షణ అత్యంత పక్కాగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో గ్రామస్థాయి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఒ శ్రీకాంత్, ఈడియం శివ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం జోరు

– ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటర్లను కలిసిన కనికి రెడ్డి, స్వరూప



దామరగిద్ద డిసెంబర్ 8(ప్రజాజ్యోతి): దామరగిద్ద మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కనికి రెడ్డి, 7వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తున్న వి. స్వరూపలు సోమవారం 7వ వార్డులో ఉధృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటి ఇంటికి వెళ్లి స్థానిక ఓటర్లను కలిసి తాము చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామంలో మౌలిక వసతుల రహదారులు డ్రైనేజ్ సమస్యలు తాగునీరు వీధిలైట్లు వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి కత్తెర గుర్తుకు 7వార్డ్ మెంబర్ అభ్యర్థికి స్టూల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేశారు. గ్రామ ప్రజల నుంచి కూడా మంచి స్పందన లభించడం గమనార్హం. గ్రామాభివృద్ధే మా లక్ష్యం %-% ప్రజా సమస్యలే మా ప్రాధాన్యత అన్న నినాదంతో ప్రచారాన్ని కొనసాగిస్తామని అభ్యర్థులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## “అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీజ్

– అక్రమంగా సప్తగిరి రైస్ మిల్లులో నిల్వ ఉంచిన మద్యాన్ని సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు: ఎస్ఐ నాగరాజు



చిన్నంబావి డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని మియాపూర్ గ్రామ పంచాయతీ గ్రామ శివార్లలో ఉన్న సప్తగిరి రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను పోలీసులు సోమవారం ఉదయం దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని చిన్నంబావి ఎస్సై ఏ. నాగరాజు వెల్లడించారు.ఉదయం అందిన నమ్మదగిన సమాచారంతో, ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి రైస్ మిల్లుపై అకస్మాత్తుగా దాడి చేశారు. తనిఖీ కొనసాగించగా పెద్ద ఎత్తున కార్టర్ బాటిళ్లు దొరికాయి. వీటి మొత్తం విలువ రూ. 2,56,608గా అంచనా వేశామని ఎస్సై తెలిపారు.స్వాధీనం చేసుకున్న మద్యం వివరాలు: ఇంపీరియల్ బ్లూ,10 కార్టన్లు.ఒక్కో కార్టన్ 96 బాటిళ్లు 90 ఎం.ఎల్, మొత్తం:86.40లీటర్లు. ఇంపీరియల్ బ్లూ 05 కార్టన్లు.ఒక్కో కార్టన్ 48 బాటిళ్లు 180 ఎం.ఎల్ మొత్తం: 43.20 లీటర్లు మెక్‌డోవెల్స్ 12 కార్టన్లు ఒక్కో కార్టన్ 48 బాటిళ్లు 180 ఎం.ఎల్ మొత్తం: 103.68 లీటర్లు మొత్తం స్వాధీనం: 27 కార్టన్లు = 233.28 లీటర్లు అంచనా విలువ: రూ. 2,56,608 మూడో దశ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిల్వ ఉంచారనే అనుమానంతో జరిగిన ఈ దాడిలో భారీగా మద్యాన్ని స్వాధీనం చేసుకుని, ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. కానిస్టేబుల్ స్వామి గౌస్ కానిస్టేబుల్ సాయి హోంగార్డు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





గద్వాల డిసెంబర్08(ప్రజా జ్యోతి (ప్రతినిధి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు తమ సొంత మండలాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు సోమవారం ధరూర్,కేటీ దొడ్డి మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్ కు ఆయా మండలాలకు చెందిన ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని,వారికిచ్చిన ఫామ్ 14 లో వివరాలను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ వద్ద సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు చేశారు.పోస్టల్ బ్యాలెట్లు దరఖాస్తు చేసుకొని వినియోగించుకోని వారి వివరాలను,ఎంతమంది వినియోగించుకున్నారో వివరాలు నమోదు చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు.ఆయా గ్రామ పంచాయతీల ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు వచ్చిన వారి వివరాలు సరిచూసుకోవాలని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ బాక్స్ కు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు వేశారా అని అధికారులను అడిగారు.పోస్టల్ విధులు నిర్వహించే సిబ్బంది పనితీరును దగ్గరుండి పరిశీలించారు.ఎలక్టోరల్ తప్పనిసరిగా మానిటరింగ్ చేసుకోవాలన్నారు ఆయా గ్రామ పంచాయతీల వారీగా బ్యాలెట్ పేపర్లలో వార్డు సభ్యుల,సర్పంచి అభ్యర్థుల వివరాలను చూశారు.పోస్టల్ బ్యాలెట్స్ ప్రక్రియ పూర్తయ్యాక ఆయా గ్రామ పంచాయతీల వారీగా వచ్చిన పోస్టల్ బ్యాలెట్స్ ను సంబంధిత ప్రిసైడింగ్ అధికారులకు అప్పగించాలన్నారు. అనంతరం కేటీ దొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.బ్యాలెట్ పేపర్స్ ముద్రణలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించారు.బ్యాలెట్ బాక్స్ లు,వివిధ పోలింగ్ ఫామ్స్,తదితర సామాగ్రిని పరిశీలించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాసరావు, ఆయా మండలాల ఎంపీడీవోలు కృష్ణమోహన్, రమణారావు, తహసీల్దార్లు నరేందర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





మహబూబ్ నగర్ డిసెంబర్ 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం రాజాపూర్, నవాబ్‌పేట్ మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు (పి.ఓ) నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. శిక్షణలో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రతి దశలో ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద తీసుకునేటప్పుడు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు, ఫార్మ్‌లు తదితర సామగ్రి పూర్తిగా ఉన్నాయా లేదా రెండు సార్లు ధృవీకరించాలని ఆమె స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్లలో సీరియల్ నంబర్లు, చినుకులు లేదా లోపాలు ఉన్నాయా పరిశీలించాల్సిన అవసరాన్ని ఆమె ప్రస్తావించారు. బ్యాలెట్ బాక్సులు సరిగా పని చేస్తున్నాయా లేదో పోలింగ్ ప్రారంభానికి ముందు పరీక్షించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటకు ముగియనుండడంతో, అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు వెంటనే అప్పగించాలని ఆదేశించారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే గెలిచిన అభ్యర్థులకు ధృవపత్రాలు జారీ చేసి, అదే రోజున ఉపసర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఒక్క ఓటు కూడా అభ్యర్థుల గెలుపు–ఓటమిలో కీలకమవుతుందని గుర్తుచేస్తూ, పి.ఓలు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా ఎన్నికల నియమాలను పాటించాలన్నారు.తరువాత రాజాపూర్ ఎం.పి.డి.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కూడా కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ, తహసీల్దార్‌తో పాటు సంబంధిత మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరగాలి.. నిబంధనలు పాటించండి: జిల్లా పోలీసుల విజ్ఞప్తి



మహబూబ్ నగర్ డిసెంబర్ 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి%-%భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు ప్రజలు, అభ్యర్థులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పోలీసులు సూచించారు.

**ప్రజలకు ముఖ్య సూచనలు :**

ఎన్నికల సమయంలో గొడవలు చేయడం, మద్యం సేవించి అల్లర్లు మొదలుపెట్టడం, రాత్రివేళ గుంపులుగా తిరగడం నిషేధం. ఓటు కొనడం%-%అమ్మడం చట్టపరంగా పెద్ద నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వెంటనే 100 లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, తప్పుడు వార్తలు పంచడం ఐటీ చట్టం కింద కేసులకు దారి తీస్తుందని హెచ్చరించారు. ప్రజలు కూడళ్ల వద్ద గుంపులుగా నిలబడి ఉద్రిక్తత సృష్టిస్తే, భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రభావం పడే విధంగా కేసులు నమోదు అవుతాయని పోలీసులు తెలిపారు. ఎన్నికల సమయంలో కేసులు పడితే బైండ్‌ఓవర్ విధింపబడి భవిష్యత్తులో చిన్న గొడవ కూడా పెద్ద కేసుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**అభ్యర్థులు %c% ప్రచార బృందాలకు సూచనలు:**

అభ్యర్థులు ప్రచారాన్ని పూర్తి నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని పోలీసులు సూచించారు. కులం, మతం ఆధారంగా ప్రచారాలు చేయడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, అనుమతి లేకుండా రాత్రివేళ ప్రచారాలు కొనసాగించడం పూర్తిగా నిషేధం. ఓటర్లకు డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ చేస్తే అభ్యర్థిత్వం రద్దు అయ్యే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల దగ్గర గుంపులు చేరి ఉద్రిక్త వాతావరణం సృష్టించరాదని, ఓటర్లపై ఒత్తిడి చేయడం, వారిని తరలించడం వంటి చర్యలు నేరమని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**నగదు రవాణాపై హెచ్చరిక:**

ఎవరైనా రూ. 50,000 కంటే ఎక్కువ మొత్తాన్ని రవాణా చేస్తే, ఆ నగదుకు సంబంధించిన ఆధారాలు తప్పనిసరిగా వెంట ఉంచాలని, లేకపోతే ఆ మొత్తం ఎన్నికల నియమావళి ప్రకారం సీజ్ చేస్తామని పోలీసులు తెలిపారు. చివరగా, “ఎన్నికలు ప్రజల కోసం శాంతిని కాపాడండి, నిబంధనలు పాటించండి, తప్పు చేసిన వారిని భయపడకుండా పోలీసులకు తెలియజేయండి” అని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ హామీలు అమలు చేసి ఓట్లు అడగాలి

– బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి (ప్రతినిధి, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ హామీలు అమలు చేసి ఓట్లు అడగాలని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జిల్లా బిఆర్ఎస్ అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నాచనహళ్లి, కిష్టగిరి, పెద్దగూడెం తాండాలలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు శివకుమార్, కాటి పద్మ, శంకర్ నాయక్ తరపున విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాండాలలో “మన పాలన %-% మన రాజ్యం” నినాదాన్ని తీసుకొచ్చింది కెసిఆర్ అని, పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలకు భద్రత కల్పించిన ఘనత కూడా కెసిఆర్ దేనని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు సాగు, తాగు నీరు అందించిన నాయకుడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయకుండా కేవలం ప్రచారం కోసమే సుమారు 3000 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని దుయ్యబట్టారు. ప్రజాపాలన పేరుతో 500 కోట్లు, సన్నల పేర్ల మార్పుకు 1000 కోట్లు, ఢిల్లీ పర్యటనలకు 250 కోట్లు, మంత్రుల హెలికాప్టర్ ప్రయాణాలకు 300 కోట్లు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు 250 కోట్లు, మిస్ వరల్డ్ కార్యక్రమానికి 200 కోట్లు, ఫ్లెక్సీలు%-%ఆర్భాటాలకు 200 కోట్లు, భారత్ సమ్మిట్‌కు 150 కోట్లు, మెస్సీ ఫుట్‌బాల్ ఈవెంట్‌కు 100 కోట్లు ఖర్చు చేసినట్లు ఆరోపించారు. ఆసరా పెన్షన్లు 4000 రూపాయలు, మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలు అమలు చేసిన తర్వాతే కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ సుపరిపాలన, నిరంజన్ రెడ్డి ప్రజాహిత పరిపాలన కొనసాగాలంటే బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వాకిటి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, నారాయణ నాయక్, కృష్ణా నాయక్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

### - సైకాలజిస్ట్ డాక్టర్. శివపురం రాధ



**వరంగల్ సిటీ, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి) :** ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు సామాజిక సేవ ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలనీ సైకాలజిస్ట్ డాక్టర్. శివపురం రాధ అన్నారు. నగరంలోని ఫోర్ట్ రోడ్ లోని ఏ.ఎస్.ఎం మహిళ డిగ్రీ పి.జి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సుకుమారి ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు వాణిశ్రీ, స్వాతి నేతృత్వంలో ఖిలా వరంగల్ మధ్య కోటలో ఎన్.ఎస్.ఎస్ శిబిరంను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ రాధ హాజరై విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడానికి కావలసిన పలు సూచనలు చేశారు. విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణిశ్రీ, స్వాతి, అధ్యాపకులు సుమలత, శ్రీవేణి, సరిత, హారిక మరియు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సమావేశం



ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08, (ప్రజాజ్యోతి) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో పలు జిల్లాల జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రక్తదానం సహా మానవతా సేవల్లో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న విశేష సేవలను కొనియాడారు. అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చే సహాయం అమూల్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా రాష్ట్ర పాలకవర్గానికి చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారులు నియామకాలపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా చైర్మన్లు, పాలక మండలి సభ్యులను త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో అవసరమైన చోట్ల రెడ్ క్రాస్ సొసైటీలకు భూ కేటాయింపు, నూతన భవనాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలో వివరించనున్నట్లు తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నెలసరి ఆర్థిక సహాయ పథకం అమలు జరగేందుకు ప్రభుత్వం దృష్టికి తప్పక తీసుకు వెళ్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెడ్ క్రాస్ సేవలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సమావేశం ముగింపులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ప్రత్యేకంగా సత్కరించి, నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, తోట రాజశేఖర్, కె. ప్రసాద్ రావు, జనార్దన్ రావు, మహేందర్ రెడ్డి, జిల్లా చైర్మన్లు గోలి అమరేందర్ రెడ్డి, ఎం.రాజేశ్వర్ రావు, మామిడి భీమ్ రెడ్డి, సాయి చౌదరి, భాస్కర్ రెడ్డి, వనజ రెడ్డి, వరప్రసాద్, కేశవ రెడ్డి, గంగేశ్వర్, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజన్న, కోటేశ్వరి, రాధాకృష్ణ, విజయ్, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్ జోరు ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ (వకీల్)



**ఎల్కతుర్తి డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు విపరీతమైన ఊపందుకుంది సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ (న్యాయవాది) గ్రామంలో విస్తృతంగా చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశిష్ట స్పందన కాలినడకన ప్రతి ఇంటి సందర్శించిన ఎర్రోళ్ల రమేష్ గ్రామస్తులు నీరాజనాలు పలుకుతున్నారు. అభ్యర్థి రమేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పదములో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బ్యాట్ గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నన్ను విజేతగా నిలబడాలని కోరారు. అభివృద్ధి గ్రామ రహదారులు పరిశుభ్రత కాలువలు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వ్యవస్థ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రావడానికి కృషి చేస్తాను గ్రామాన్ని సస్యశ్యామలంగా ఇలా అనేక సమస్యలు పరిక్షిస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని కుటుంబ సభ్యుడిగా ఉంటానని ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు కల్పించాలని దానికోసం కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే కోతులనడుమ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ న్యాయవాది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుబేదారి పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించిన సెంట్రల్ జోన్ డీసీపీ





**హనుమకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08, (ప్రజాజ్యోతి) :** సెంట్రల్ జోన్ డీసీపీ ధారా కవిత సుబేదారి పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసర ప్రాంతాల శుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. స్టేషన్ ను వచ్చే ప్రజలతో సిబ్బంది వ్యవహరించే తీరు, స్పందన వేగం, మహిళ పిల్లల ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను కూడా వివరంగా డీసీపీ ప్రజల్లో నేరాల నివారణపై అవగాహన పెంచే దిశగా పోలీస్ సిబ్బంది మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా మారక ద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు వంటి నేరాలపై గ్రామ స్థాయి వరకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తరించాలని ఆదేశించారు. యువతలో డ్రగ్స్ పెరుగుతున్న ప్రమాదం గురించి ప్రత్యేకంగా చర్చిస్తూ, విద్యాసంస్థలు, కాలేజీలు,పబ్లిక్ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## హనుమకొండ పీఎస్ నుండి అంతర్ రాష్ట్ర దొంగల పరార్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ నగరం నడిబొడ్డున ఉన్న హనుమకొండ పోలీస్ స్టేషన్ నుండి అంతర్ రాష్ట్ర దొంగలు పరార్ అయ్యారు. సోమవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటు చేసుకున్నది. ఇతర రాష్ట్రానికి చెందిన నలుగురు గంజాయి నిందితులను నార్కోటిక్స్ పోలీసులు పట్టుకొని హనుమకొండ పోలీసులకు అప్పగించారు. హనుమకొండ పోలీసు స్టేషన్ కంప్యూటర్ రూమ్ నుంచి సోమవారం తెల్లవారుజామున 5గంటలకు సెంట్రీ డ్యూటీ పోలీసుల కళ్లు గప్పి కంప్యూటర్ రూమ్ వెనుక భాగం డోర్ పగలగొట్టి ముగ్గురు దొంగలు పరార్ అయ్యారు. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు సీరియస్ కావడంతో పారిపోయిన దొంగలను పట్టుకివడానికి హనుమకొండ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ఎన్నికల నియమావళి ఖర్చులపై అభ్యర్థులకు దిశా నిర్దేశం

### - తహసీల్దార్ ముప్పు కృష్ణ




**నల్లబెల్లి/డిసెంబర్ 8(ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్. వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, అలాగే ఎన్నికల ఖర్చులకు సంబంధించిన నిబంధనలపై సోమవారం నల్లబెల్లిలో అవగాహన సదస్సు నిర్వహించారు. తహసిల్దార్ ముప్పు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అభ్యర్థులు విధిగా పాటించవలసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి, అలాగే ఎన్నికల వ్యయ పరిమితులను, వాటిని నిర్వహించాల్సిన విధానం గురించి సమగ్రంగా వివరించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేపట్టే ప్రతి ఖర్చును పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా చూపించాల్సిన ఆవశ్యకతను అధికారులు తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో మండల ప్రత్యేక అధికారిణి చంద్రకళ, ఎంపీడీఓ శుభ నివాస్, స్థానిక ఎస్సై లక్ష్మారెడ్డి, మండల ఎన్నికల వ్యయ పరిశీలకులు ఖీరు నాయక్ పాల్గొన్నారు. వారితో పాటు సర్పంచ్. వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అభ్యర్థులందరూ సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

## గులాబీ జెండా ఎగురవేసేందుకు ప్రజలు సిద్ధం

### - మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాణి

### - కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

**నల్లబెల్లి /డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** నల్లబెల్లి మండలంలో గ్రామ గ్రామాన గులాబీ (బిఆర్ఎస్) జెండా ఎగురవేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి అన్నారు. సోమవారం శనిగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. యాదవ సంఘం సొసైటీ అధ్యక్షుడు సుంకరి రమేష్, మాజీ వార్డు మెంబర్ పొన్నం రవి గౌడ్, మాజీ స్కూలు కమిటీ చైర్మన్ దండు రాజు, కుర్మిల్ల రాజు లకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో డా. సారంగపాణి, చెట్టు పల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా. సారంగపాణి మాట్లాడుతూ. అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. 420 హామీలు ఇచ్చి, 6 గ్యారంటీలతో గారడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని ఆయన అన్నారు.ఒక్క యూరియా బస్తా కోసం తెలంగాణ రైతాంగం అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని ప్రస్తావించిన ఆయన.ఈరోజు తమ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి అశోక్, కక్కెర్ల శోభన్, బసవ రాజుల భాస్కర్, నీలం సుధాకర్, కొలగని జంపయ్య, దండు శ్రీనివాస్, ఉట్కూరి రాజేందర్, ఉట్కూరి శ్రీనివాస్, బూర శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు పోలేపాక రాజు, మామిడి పల్లి రాజు, పూజారి రాజు, పూజారి రంజిత్, ఓరుగంటి రాజుతో పాటు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత - దేవేందర్ ని ఆదరించండి



- స్థానిక నాయకులు బీసీ బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి
- హైదరాబాద్ అభ్యర్థి వద్దు మన గ్రామంలో ఉండే అభ్యర్థినే ముద్దు
- దొర పాలనా వద్దురా ప్రజా పాలనే ముద్దు రా
- సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత
- దేవేందర్ కత్తెర గుర్తుకే మన ఓటు.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కోడలు కుంజా కుసుమాంజలి సూర్య



**ఏటూర్ నాగారం 6డిసెంబర్ 08 ప్రజాజ్యోతి :** ఏటూరునాగారం మండలం చింతలపాడు, భూటారం గ్రామం నందు ఏటూరునాగారం మేజర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుడ్ల శ్రీలత - దేవేందర్ కత్తెర గుర్తుకు 16 వ వార్డ్ నెంబర్ గా కుడుముల సారమ్మా గ్యాస్ పొయ్యి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకి కుంజా కుసుమంజలి సూర్య వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేండ్ల గా పరిపాలన చేసిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మన ఏటూరునాగారం గ్రామం కు ఎం తెచ్చారు ఎం ఇచ్చారో ఓటు అడిగే ముందు బి ఆర్ ఎస్ నాయకులు దొరకు ఓటు వేయమనే ముందు గ్రామ ప్రజలకు చెప్పాలి అని అదేవిధంగా పదేండ్ల బి ఆర్ ఎస్ పాలనా ఏటూరునాగారం గ్రామానికి వాళ్లు ఇచ్చిన ఇండ్లు 41 ఇండ్లు మాత్రమే మన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుండి ములుగు నియోజకవర్గంకు మంత్రి సీతక్క చొరవ 5000 వేల ఇండ్లు తీసుకొనిరాగా మన ఏటూరునాగారం గ్రామ పంచాయతీ కి 200 ఇండ్లు ఇవ్వగా ఏప్రిల్ నేల మిగిలిన వారందరికీ ఇండ్లు కచ్చితంగా ఇస్తాం అని అదేవిధంగా, 3012 మందికి 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించినం అరత కలిగిన మిగిలిన వారందరికీ కచ్చితంగా ఇస్తాం, తెల్ల రేషన్ కార్డు దారులకి ఉచిత సన్న బియ్యం పంపిణీ, సుమారుగా 6 కోట్ల రూపాయలతో నుతనంగా బస్సు డిపో, 15 కోట్ల రూపాయలతో నూతనంగా ఐటిడిఏ భవన నిర్మాణం, 85 లక్షల రూపాయలతో చాపల మార్కెట్ నుండి వై జంక్షన్ వరకు సెంటర్ లైటింట్ సిస్టమ్ ను ఏర్పాటు చేసాం, కోటి రూపాయలతో కొత్త కూరగాయల మార్కెట్ భవన నిర్మాణం మంజూరు చేశాం, సుమారుగా 3 కోట్ల రూపాయలు పైన సీసీ రోడ్ల కు డ్రైనేజి నిర్మాణం కు నిధులు మంజూరు చేసాం, ఒక కోటి 50 లక్షల కమ్యూనిటీ భవనం కు కేటాయించాం,ఫైర్ స్టేషన్ కు 2కోట్ల రూపాయలు నిధులు?? మంజూరు చేశాం, 5,50 కోట్ల రూపాయలు బీటి రోడ్లు కు నిధులు మంజూరు చేశాం, మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, 500 రూపాయలు బోనస్, మహిలాలందరికి ఉచిత బస్సు ప్రయాణం, ఇలా ఎన్ని సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత మన ప్రజా ప్రభుత్వం ముందు చూపుతో అభివృద్ధి చేసే నాయకురాలు మన సీతక్క అనేది మరొకసారి విన్నవిస్తూ మన గ్రామం ను అభివృద్ధి పదం లో నడవాలి అంటే ప్రభుత్వం తో పని చేయించే నాయకులు మంత్రి తో నిధులు తీసుకొచ్చే విధంగా ఉండి గ్రామ అభివృద్ధి జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బీసీ బిడ్డ మన సోదరీ గుడ్ల శ్రీలత - దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించండి అని వేడుకుంటు గల్లీలో, ఢిల్లీలో లేని అధికారంలో బిఆర్ఎస్.పార్టీ కి ఓటేస్తే అది మోరీలో వేసినట్టే దొరకు ఓటేస్తే గ్రామ పంచాయతీ లో పనులకు హైదరాబాద్ వెళ్ళాలి వాన వచ్చిన, వరద వచ్చిన ఏదైనా జరిగిన అందుబాటులో ఉండే నాయకులు మన శ్రీలత - దేవేందర్ ని గెలిపించి మన గ్రామం ను అభివృద్ధి పదం లో నడిపించాల్సిన బాధ్యత మనపైన వుంది కనుక కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించుకోవాలి అని కోరిన కుంజా కుసుమంజలి సూర్య ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు కుర్సం రమేష్, నాయకులు గంగినేని శేషగిరి, నరేష్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఉన్నాం ప్రజల కోసం ఏమి చేయటానికైనా మేము సిద్ధం

- ప్రజలు మాకు అండగా ఉన్నారు ప్రజా సంక్షేమమే మా ధ్యేయం
- గ్రామపంచాయతీని అవినీతి రహిత పాలన అందిస్తాం
- ప్రజా సమస్యలు పరిష్కరించి పంపిస్తాం
- కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు



**ఏటూరు నాగారం డిసెంబర్ 08 ప్రజాజ్యోతి :** గంగ దేవి పల్లి గ్రామాని ఆదర్శవంత తీసుకొని గ్రామంను ఏటూరునాగారంను తీర్చిదిద్దుతాం ఏటూరునాగారం జనరల్ స్థానంలో మా సతీమణి కాకులమర్రి శ్రీలత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు. ఏటూరునాగారం మహిళా జనరల్ స్థానం రావడంతో గ్రామంలో ఉన్న పెద్దలు పార్టీలకు అతీతంగా యువకులు నిర్ణయం మేరకు పోటీలో నిలబడటం జరిగింది. ఏటూరునాగారం గ్రామానికి మొట్ట మొదటి సర్పంచ్ మా తాత గోపాల్ రావు వీధిలైట్లు లేని పరిస్థితుల్లో నూనె దీపాలకు నూనె అందించి వీధి దీపాలను వెలిగించిన చరిత్ర ఉంది అన్నారు. మా నాన్న కాకులమర్రి చక్రధర్ రావు సర్పంచ్ గా ఉండి మానసపల్లి ఐటీడీ వెనుక కాలనీలు ఏర్పాటు చేయడం జరిగింది నీతి నిజాయితీతో పరిపాలన అందించిన కుటుంబం మాది మా పెదనాన్న విజయ రామారావు నీతి నిజాయితీగా పేరు తెచ్చుకున్న ఒక సిబిఐ డైరెక్టర్‌గా చేసి రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా గోదావరి ముప్పు నుండి వాగులకు అడ్డంగా కట్టలు కట్టిన చరిత్ర ఉంది. మా కుటుంబం ప్రజలకు సేవ చేసే కుటుంబమే మేము సేవకులుగానే ఉంటాం మంత్రి ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ఉంటుంది ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం వార్డు మెంబర్ గా పోటీ చేసే హక్కు మాకు ఉంది. ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ప్రతి పౌరుడు ది విమర్శించే హక్కు హక్కు మీకు ఎక్కడిది. జనరల్ స్థానంలో పోటీ చేయడం తప్ప వ్యక్తుల మీద దాడి సరికాదు కచ్చితంగా ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది మన ప్రాంతం అభివృద్ధి చెందాలి అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని లక్ష్మణ్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా ప్రజల సంక్షేమానికి వినియోగిస్తాం. మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో కానీ గ్రామపంచాయతీలో అవినీతి రాజ్యమేలుతుంది అవినీతిని అరికట్టడమే మా లక్ష్యం అవినీతి రహిత పాలనే మా నినాదం. కాకులమర్రి శ్రీలత సర్పంచ్ అయినంక ఇంటి పర్మిషన్ కోసం ఏ దరఖాస్తు అయిన అవినీతి లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ఇంటికి కొరియర్‌లో పంపిస్తాం ఆఫీసులు చుట్టూ తిరిగే పనేలేదు. ఏటూరు నాగారం గ్రామపంచాయతీలో అవినీతి లేని పరిపాలన అందించటమే మా లక్ష్యం. ఏటూరు నాగారం గ్రామపంచాయతీని ఒక గంగాదేవి పల్లి ఆదర్శ గ్రామం లెక్క తీర్చిదిద్దుతాం రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా ఏటూరు నాగారాన్ని తీర్చేదిద్దటమే మా లక్ష్యం అని కాకులమర్రి లక్ష్మణ్ బాబు చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వంలో దయాకర్ రావు సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు బ్రహ్మాండంగా వేసినం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ఏటూరునాగారంలో అందించామని గర్వంగా చెప్పుకుంటామని కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. మంత్రిగారు ఒక హోదాలో ఉండి దొర అని సంబోధించడం బాధాకరం మీ అనుచరులతో ఎంత తిట్టిచ్చిన ఎంత దుర్భాషలాడినా మా ప్రాంతా అభివృద్ధి గ్రామ అభివృద్ధి కోసం ఎన్ని మాటలు అయినా పడతా ప్రజలు గ్రహిస్తున్నారుఅవినీతి లేకుండా పరిపాలన బాగా చేయటమే మా లక్ష్యం. ఇక్కడ ఉన్న పేద ప్రజలకు చాలామందికి ఇల్లు లేవు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాకుండా నా మిత్రులు శ్రేయోభిలాషుల ద్వారా పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇవ్వటమే మా లక్ష్యం. రాజకీయాల్లోకి రాకముందు నుండి 20 సంవత్సరాల నుండి ప్రజాసేవలో ఉన్న కుటుంబం మాది. కాకులమర్రి శ్రీలత సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారంలో తిరుగుతున్న సందర్భంలో ప్రజలకు మేము చేసిన సహాయాన్ని వాళ్లే వచ్చి కన్నీళ్లు పెట్టుకుని చెప్తుంటే కొన్ని సంఘటనలు వింటుంటే మాకు దుఃఖం వచ్చింది. ప్రచారంలో తిరుగుతున్న సందర్భంలో ప్రజలు మా కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారు మా కుటుంబానికి ఇంతకంటే ఏమి కావాలి ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం మేము చేసిన సేవలు ప్రజలే చెప్పడం మాకు చాలా ఆనందాన్ని కలిగించిందని లక్ష్మణ్ బాబు అన్నారు. కాకులమర్రి శ్రీలత గెలిచిన తర్వాత ప్రజల కోసం ఏమైనా చేస్తాం వారిని అని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం. మీరుఎంత దుమ్మెత్తి పోసిన ప్రజలు మా పక్షాన ఉన్నారు బ్రహ్మాండంగా భారీ మెజార్టీతో కాకులమర్రి శ్రీలత గెలవబోతోంది. ప్రజాసేవలో మేము ముందుంటాం అని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ పార్టీ

**రాయపర్తి డిసెంబర్ 8 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, పెరిక వేడు, రాయపర్తి, కొండూరు, తిరుమలాయ పెల్లి, కాట్ర పెల్లి, గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారన్ని నిర్వహించారు. పుల్ల కల్పన ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించి, సమావేశంలో మాట్లాడినరు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలుగా హామీలను నెరవేర్చలేక పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, మహిళలు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# నాయకుడిని కాదు... భవిష్యత్తును ఎంచుకోండి

## సేవ చేసేందుకు వస్తున్న..గెలిపించి ఆదరించండి

## బండ రామారం సర్పంచ్ అభ్యర్థి రేగటి వెంకటేష్

తుంగతుర్తి, డిసెంబర్ 8,(ప్రజా జ్యోతి): సాంప్రదాయ రాజకీయాలకు దూరంగా, గ్రామానికి కొత్త ఆలోచన %-% కొత్త దిశ %-% కొత్త నేతృత్వం అవసరం అని భావిస్తూ సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వచ్చానని గ్రామ ప్రజలు ఆదరించి





ఓటు వేసి నన్ను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి రేగటి వెంకటేష్ అన్నారు.మండల పరిధిలోని బండ రామారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రేగటి వెంకటేష్ జిల్లా నాయకులు రేగటి రవి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే మందుల సామెల్ ఆశీస్సులతో జిల్లా నాయకులు రేగటి రవి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని తెలిపారు. నాయకుడిని కాదు భవిష్యత్తు చేయించుకోండి అని పిలుపునిచ్చారు. నేను నాయకుడిగా కాదు.. మీలో ఒకరిగా సేవ చేసేందుకు ముందుకు వచ్చాను, నన్ను ఆదరించి గెలిపిస్తే గ్రామం మాట్లాడుకునేలా చేస్తానని అన్నారు. ప్రతి కుటుంబానికి గుర్తింపు వచ్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ ఏ సమస్యలున్న వెంటనే పరిష్కారం చూపుతానని తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు చూపడంతో పాటు, అభివృద్ధి నిర్ణయాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తానని తెలిపారు.గ్రామం ఎప్పటినుంచో ఎన్నికలు చూసిందనీ కానీ.. ఇప్పుడు మార్పు చూడాలని అభ్యర్థి స్పష్టం చేశారు. ప్రచారంలో పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి గా కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో
- ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతా
- సర్పంచ్ అభ్యర్థి కృషవేణి వెంకటేష్

భువనగిరి,డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) భువనగిరి మండలం,చందుపట్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా కృష్ణవేణి వెంకటేష్ కత్తెర గుర్తుకు ఓట్లు,వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో చందుపట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతానని



సర్పంచ్ అభ్యర్థి కృషవేణి ఎన్నికల ప్రచారం లో ఓటర్లను కోరారు.అదే విధంగా ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామ సర్పంచ్ ఇంచార్జ్ గా ఎండీ,గ్రంధాలయం చైర్మన్,ఎన్నికల ప్రచారం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చందుపట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిని కృష్ణ వేణి గతం లో ఊరిని అభివృద్ధి చేసారని గుర్తు చేసారు.ఇందిరమ్మ ఇండ్లు సీసీ,రోడ్ల నిర్మాణం ఉచిత కరెంట్ రేషన్ కార్డులు ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు అందించారని అన్నారు.అదే విధంగా కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో కృష్ణ వేణి ని గెలిపించాలని ఓటర్లను కోరారు.అలాగే సర్పంచ్ గా కృషవేణి ని గెలిపిస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో ఊరును ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతారని అన్నారు.ఎన్నికల ప్రచారం లో గ్రామ పెద్దలు యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

## బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జూకంటి అనిల్

స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జూకంటి అనిల్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు



మండలం టంగుటూరు గ్రామంలో ఇంటింటి కి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య రాకుండా చూసుకుంటామని అందుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థులను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అనురాధ, మాజీ ఉపసర్పంచ్ నీల రామన్న, కేశవులు ,రామ రుషి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బుద్ధవనానికి దక్షిణాసియా రాయబారుల బృందం పర్యాటన

- బుద్ధుని జ్ఞాన మార్గం ప్రపంచానికి ఆదర్శం
- రాయబారుల హృదయాలను గెలిచిన బుద్ధవనం
- విదేశీ రాయబారుల ప్రశంసలు
- బుద్ధవనం ప్రత్యేక అధికారి

నాగార్జునసాగర్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం వారసత్వ థీమ్ పార్క్ తమను ఎంతో ఆకట్టుకుందని దక్షిణాసియా దేశాల రాయబారులు అన్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులు మలేషియా హై కమిషనర్ ముజఫర్ షాబిన్ ముస్తఫా,నేపాల్ రాయబారి డాక్టర్ శంకర్ ప్రసాద్ శర్మ, భూటాన్ రాయబారి మేజర్ జనరల్ వెట్ సోప్ నాంగ్యెల్,థాయిలాండ్ రాయబారి చావనార్ట్ తంగ్ సుపంత్,మె కార్యదర్శి రుచీ సింగ్ సోమవారం బుద్ధ వనాని సందర్శించారని బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.ఈ సందర్భంగా బుద్ధవనం ఎంట్రన్స్ ప్లాజా వద్ద వారికి తెలంగాణ సాంప్రదాయ ప్రకారం కోలాటం డప్పుల నృత్యాలమధ్య స్వాగతం పలికారు.బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బౌద్ధ శాలువాలతో పుష్పగుచాలతో వారిని ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం రాయబార్ల బృందం బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద, మహా స్తూపం లోని ఆచార్య నాగార్జున విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో బుద్ధ వనములో నిర్మాణంలో ఉన్న బుద్దిస్ట్ డిజిటల్ ఎక్స్పీరియన్స్ మ్యూజియాన్ని, తెలంగాణలో బౌద్ధ



వారసత్వం పై వీడియోలను వారు వీక్షించారు. బుద్ధవనం ప్రత్యేకతల గురించి ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో బౌద్ధ విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వారికి వివరించారు.మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ లోని మహాబోధి బుద్ధ విహార సంచాలకులు బుద్ధ పాల ప్రత్యేక బౌద్ధ ప్రార్థనలు నిర్వహించిన అనంతరం బుద్ధవనం సందర్శించిన రాయబారులను ఆశీర్వదించారు. బుద్ధవనం లోని వివిధ విభాగాలను సందర్శించిన రాయబారులు మాట్లాడుతూ ఇంత పెద్ద మహాస్థూపాన్ని,దాని చుట్టూ ఉన్న వేలాది శిల్పాలను,ఎన్ని రకాల స్థూపాల నమూనాలను శ్రీలంక బుద్ధుని శిల్పాన్ని,జాతక కథ శిల్పాలను ఒక్కచోట చూడడం గొప్ప విషయమని వారు అన్నారు.1700 సంవత్సరాల తర్వాత అమరావతి శిల్పకలకు మళ్లీ ప్రాణం పోశారని మహా స్తూపం అంతర్భాగంలోని అలంకరణ తమ ఎంతో ఆకట్టుకుందనరు ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రభుత్వం బుద్ధ వనాన్ని అత్యంత అద్భుతంగా నిర్మించారని కొనియాడారు.అనంతరం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ



టూరిజం హెూటల్స్ జీఎం నాథన్,ఏ జి ఎం జంగయ్య రాయబార్ల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అతర్వాత సుందరంగా అలంకరించిన తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునసాగర్ జలాశయంలో విహరించారు.ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం ఆర్ట్,ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు,లాంచీ యూనిట్ మేనేజర్ హరి,విజయ విహార్ మేనేజర్ కిరణ్,స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య,పెద్దవూర ఎస్సై ప్రసాద్ నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ వేణు, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ లాంచీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ కావాలనుకుంటే కెసిఆర్ అభ్యర్థికి ఓటెయ్యాలి

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు డిసెంబర్ 8 ప్రజా జ్యోతి గ్రామాలలో ఎక్కడ చూసినా కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని చెబుతున్నారని కెసిఆర్ రావాలంటే గ్రామాలలో నిలబడే సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించినట్లయితే కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇంతవరకు హామీలు నెరవేర్చలేదన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్న మాట ఎటు పోయిందన్నారు. 2000 రూపాయల పింఛన్దారులకు 4000 రూపాయలు ఇస్తానని ఎంటికల ముందు హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వలేదని హేళన చేశారు. రాష్ట్రంలో చేతగాని పాలన ఎందుకు చేయాలని ఎద్దేవ చేశారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 50వేల రూపాయలు అప్పు ఉన్నదని చెప్పారు. గ్రామంలో కాంగ్రెస్ లో ఉండే లీడర్ల మాట మహిళలపై అసభ్యంగా మాట్లాడుతున్నారని అలాంటి మాటలు మాట్లాడితే గ్రామ మహిళలు వారికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గతంలో నేను అధికారంలో ఉన్నప్పుడు గ్రామాన్ని అభివృద్ధి చేశానన్నారు. ఇప్పటికి కూడా గ్రామం అంటే నాకు ఎంతో



ప్రేమ ఉన్నదని అందుకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముద్దేపాక దానమ్మ నరసయ్యల బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ , గ్రామ శాఖ అధ్యక్షుడు సుధీర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి, బీజాని బాలరాజు, రమ్య, ఐలయ్య,రాములు, సంఘ స్వామి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ఆలేరు డిసెంబర్ 8 ప్రజా జ్యోతి బిజీ అభ్యర్థి సర్పంచ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం



గొలనుకొండ గ్రామంలో స్థానిక ఎన్నికల సంస్థల ఆధారంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకుడు సామాజిక స్పృహ కలిగిన మాటూరు నవీన్ ని గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్, నాయకులు జమ్మాపురం పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రామ్ మనోహర్ లోహియ సమతాన్యాస్ స్కాలర్షిప్ లకు జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థుల ఎంపిక

భువనగిరి,డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల కు



చెందిన పిజి, డిగ్రీ విద్యార్థులకు బద్రి విశాల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్ వారు మెరిట్ స్కాలర్షిప్లు ప్రకటించారు.స్కాలర్షిప్లు పొందిన వారిలో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పీజీ విద్యార్థులైన ఎం అనూష మరియు సిహెచ్ తేజస్విని లకు 13,500 రూ లు మరియు డి.దివ్య భవాని ఏ.విజయ్ కుమార్ బి.మాధురి, ఆర్. వైష్ణవి ఎస్.భవిత లకు 10,000రూ.ల చొప్పున నగదు స్కాలర్షిప్ లను చెక్కు ల ద్వారా అందించడం జరిగింది. ప్రతి, సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు,ఈ ట్రస్ట్ నుండి మెరిట్ స్కాలర్షిప్లు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం,వైస్ ప్రిన్సిపల్ ఏ.మనీపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్.నవీన్, కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎల్మా రెడ్డి అధ్యాపకులు సుధాకర్ కిషోరి, సోనీ వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు డిసెంబర్ 8 ప్రజా జ్యోతి స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంగరాజు మాధవి రామకృష్ణ ల కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆలేరు



మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి ఓటర్లను కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి సర్పంచి అభ్యర్థిని గెలిపించాలన్నారు. పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే అభ్యర్థి గెలుస్తాడన్నారు. గ్రామంలో సమస్యలు ఏమైనా ఉంటే వాటిని తీర్చేందుకే మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మాదానిక ఫిలిప్స్ , గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కిష్టయ్య, ఐలి కృష్ణ, మధు, శ్యామ్, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలుపు భారాన్ని భుజాన వేసుకొని... ప్రచార బరిలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కుటుంబం

## వంతులు వేసుకుని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం

మిర్యాలగూడ, డిసెంబర్ 08,(ప్రజాజ్యోతి ): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తోపాటు కుటుంబ సభ్యులంతా మండలాల వారీగా వంతులు వేసుకుని మరీ గ్రామ గ్రామాన అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం లో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ వేములపల్లి మండలంలో, ఆయన సతీమణి మాధవి దామరచర్ల మండలంలో, పెద్ద కుమారుడు సాయి ప్రసన్న కుమార్ మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణమాఫీ



చేసిందన్నారు. పేదల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు పంపిణీ వడ్డీ లేని రుణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలనలో కాంగ్రెస్ దూసుకుపోతుందన్నారు. మరిన్ని పథకాలను అమలు చేసేందుకు, గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీకి దన్నుగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యులైన అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలీ

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శంకర్

ఆలేరు డిసెంబర్ 8 ప్రజా జ్యోతి స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కందుల శంకర్ ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మ%శీ%తపూరి గ్రామంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం



నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూస్తామన్నారు పారిశుధ్య సమస్య ఉండకుండా చూస్తానన్నారు. గ్రామంలో సమస్యలు రాకుండా ఉండేవిధంగా ప్రతి ఒక్కరితోని మమేకమై ఉండి పని చేస్తామన్నారు. గ్రామ ఓటర్ల సలహా సూచనలు మేరకు ఎవరికి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానన్నారు. అందుకు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఒకసారి సర్పంచిగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చెక్క సూర్యం, నర్సింగరావు, భాస్కర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు ప్రధానమంత్రి జీవన్ బీమా చెక్కు అందజేత

గరిడేపల్లి,డిసెంబర్ 08(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన బీమపంగు శాంత, గుండాల సైదులు వీరిద్దరు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. వీరు గతంలో గరిడేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు నందు 436రూపాయల తో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పాలసీ తీసుకోవడంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె .జనార్ధన్ తన చేతుల మీదుగా ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల బీమా చెక్కులను బాధితుల నామినీలు అయిన బీమపంగు మట్టయ్య,గుండాల మంగమ్మ కు అందించారు.ఈ కార్యక్రమం లో



ఫీల్డ్ ఆఫీసర్ ఎల్. ఆనంద్,ఎ.రామాంజినేయులు, ఇతర బ్యాంకు సిబ్బంది తో పాటు హుజుర్నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ బి.గోపి, పి.శ్రావణ్ కుమార్, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ ఉన్నత పాఠశాలలో కంప్లైంట్ బాక్స్‌ల ఏర్పాటు






**కమ్మర్‌పల్లి డిసెంబర్ 8.ప్రజా జ్యోతి.** కమ్మరపల్లి మండలం కోనాపూర్ ఉన్నత పాఠశాలలో బాలికా సాధికారత మరియు కౌమార రక్షణ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఈవ్ టీజింగ్ మరియు ఇతర సమస్యల కోసం మరియు మధ్యాహ్నం భోజన పథకంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది. క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం కంప్లైంట్ బాక్స్ తెరిచి సమస్యలకు పరిష్కారం సూచించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ తెలిపారు. పాఠశాల స్థాయిలో పరిష్కరించే సమస్యలు సంబంధితుల తల్లిదండ్రులకు తెలిపి పరిష్కరించడం జరుగుతుందని, తీవ్రమైన సమస్యలు కమ్మర్పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తమ పేర్లు రాయకుండా సమస్యలు రాసి రహస్యంగా బాక్స్ లో వేసే ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అవినీతి అంతం, అభివృద్ధే నా లక్ష్యం

### – సర్పంచ్ అభ్యర్థి తలారి వసంత సుధాకర్



**ఇందల్వాయి డిసెంబర్/ 8 (ప్రజాజ్యోతి న్యూస్)** ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తలారి వసంత సుధాకర్ ఇంటింటి ప్రచారంలో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా తలారి వసంత సుధాకర్ 14-12-2025 నాడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నిక ఉన్నందు. నన్ను మీతోటి సహోదరిగా ఆశీర్వదిస్తారని నా యొక్క ఆశ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎల్లారెడ్డి పల్లె గ్రామపంచాయతీని నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. ఎల్లారెడ్డి పల్లె గ్రామపంచాయతీ ని ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని వసంత సుధాకర్ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. ఈ నా వెనుక గ్రామ ప్రజలే నాకు అండగా నిలిచి నన్ను ముందుకు తీసుకెళ్తారని నన్ను ఆశీర్వదిస్తారని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

## తగ్గేదేలే పల్లెల్లో వేడెక్కిన రాజకీయం

- తారస్థాయికి చేరిన ప్రచారం
- ఒకరికి మించి మరొకరు
- ఖర్చుకు వెనుకడుగు వేసేదేలే
- సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం



**సదాశివనగర్, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)** సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సదాశివ నగర్ మండలంలో రాజకీయ వేడి మరింత పెరిగింది. “తగ్గేదేలే” అన్నట్టుగా అభ్యర్థులు ప్రచారాన్ని తార స్థాయికి తీసుకెళ్లి ఓటర్లను ఆకర్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు గల్లి, గల్లికి తిరుగుతూ ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అంటూ తమ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. పల్లెల్లో ప్రతి వీధి ప్రచార హోరాహోరీతో కిక్కిరిసిపోగా, అభ్యర్థులు ఒకరికి మించి మరొకరు తమ బలం చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఖర్చుకైనా వెనుకడుగు వేయకుండా, వాహన ర్యాలీలు, మిటింగ్‌లు, ఇంటింటి ప్రచారంతో ఎన్నికల రంగు చాచుకుంటోంది.ఇక సోషల్ మీడియాలో అయితే ప్రచారం మరింత చురుకుగా సాగుతోంది. వీడియోలు, తమ గుర్తుల పోస్టర్లతో ప్రమోషనల్ రీల్స్‌తో అభ్యర్థులు తమ వైపు ప్రజల దృష్టిని ఆకర్షించాలని బిజీగా ఉన్నారు. యువత సోషల్ మీడియా టీంలుగా మారి రోజంతా ప్రచార కంటెంట్‌ను వైరల్ చేస్తున్నారు. మండలంలోని ప్రధాన గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ సమరంతో గ్రామీణులు ఉత్కంఠగా చూడగా, ఎవరు ముందంజలో నిలుస్తారన్న చర్చలు పలు వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

### సర్పంచ్ అభ్యర్థి గౌండ్ల శ్రీనివాస్



**బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలోని బరంగి ఏడిగి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల హోరు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. ఈ గ్రామానికి ఓ ప్రత్యేకత ఏంటంటేఇక్కడి ఓటర్ల మనసు అంచనా వేయడం సులభం కాదు. ఒకే పార్టీకి చెందిన రెండు వర్గాలు బరిలో నిలవడంతో గ్రామ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఇలాంటి పరిస్థితుల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి మద్దతుతో ముందుకు వస్తున్న సర్పంచ్ అభ్యర్థి గౌండ్ల శ్రీనివాస్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. తనదైన శైలిలో ప్రజలను కలుసుకుంటూ, “ఒక్క అవకాశం ఇవ్వండి%౹౼% అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా” అని గ్రామస్థులకు హామీ ఇస్తున్నారు. ప్రజల కోసం, గ్రామం అభివృద్ధి కోసం కష్టపడేందుకు సిద్ధమని, వచ్చే 10 సంవత్సరాలు ప్రజాసేవకే అంకితం చేస్తానని శ్రీనివాస్ చెబుతున్నారు. ప్రతి ఇంటి సమస్య, ప్రతి కుటుంబం అవసరం తనకు తెలుసని, ఎవరికి అయినా అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన ధ్యేయమని చెప్పారు. గ్రామం ఎదుర్కొంటున్న నీటి సమస్య, విద్యుత్ సమస్య, పారిశుద్ధ్యం, రహదారులు, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని ప్రజలకు భరోసా ఇస్తున్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదం, గ్రామ ప్రజల మద్దతు ఇద్దరూ తన పక్షాన ఉండడంతో గౌండ్ల శ్రీనివాస్ బరిలో నిలవడం అపోజిషన్ వర్గాల్లో స్పష్టమైన టెన్షన్‌ను పెంచిందని గ్రామస్థులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి సేవ చేయాలని అడుగులు వేస్తున్న గౌండ్ల శ్రీనివాస్ కోసం మద్దతు మరింత పెరుగుతోంది.




## ప్రిసైడింగ్ అధికారులు

# పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

### – శిక్షణా తరగతుల్లో పలు అంశాలపై సూచనలు సలహాలు చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**దోమకొండ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని రైతువేదిక లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ, మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక రెండవ సాధారణ ఎన్నికలు %-% 2025 నిమిత్తం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం సందర్శించారు.శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో, న్యాయం, పారదర్శకత, శాంతి భద్రత లతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రిసైడింగ్ అధికారులు మొత్తం పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, ఎటువంటి లోపాలకు తావివ్వకుండా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని, ఓటర్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్వహణ, శాంతి భద్రత చర్యలు సమర్థవంతంగా అమలు అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అధికారి ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్ ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన చేసుకొని పోలింగ్ విధులకు సంబంధించి అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.పోలింగ్ సమయంలో ఏవైనా అడ్డంకులు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పోలింగ్ రోజున అనుసరించడం చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు.పోలింగ్ ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదం జరగకుండా, సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11 న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట (1.00) , వరకు అనంతరం ఓట్ల లెక్కింపు కూడా జరుగనుందని అన్నారు.పోలింగ్ కు ఒకరోజు ముందు 10 వ తేదీ ఉదయమేడిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, తమకు కేటాయించిన కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ ను తీసుకువెళ్ళాలని అన్నారు. చెక్ లిస్టు కు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకున్న అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లు చేసుకోవాలనీ తెలిపారు. ఓటింగ్ విషయంలో గోప్యత పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులలో పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓ లకు సూచించారు. పోలింగ్ శాతం, ఓట్ల లెక్కింపు వివరాల ప్రకటనలో అప్రమత్తంగా ఉంటూ పక్కాగా నిర్ధారణ చేసుకున్న తరువాతనే ఓటింగ్ శాతాన్ని, కౌంటింగ్ వివరాలను వెల్లడించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ తరగతుల్లో డీఎల్పీవో శ్రీనివాస్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎంఇఓ, శిక్షణా నిర్వాహకులు నర్సింహులు, జ్యోతి, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు , తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## బీర్కూర్‌లో త్రిముఖ పోటీ.. ఎవరి ధీమా వారిదే..

### బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా అరిగే ధర్మతేజ



**బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్ 08(ప్రజా జ్యోతి)** బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండలం రాజకీయపరంగా ఎప్పటి నుంచో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అసెంబ్లీ ఎన్నికలైన ప్రతీసారి బీర్కూర్ నుంచి వచ్చే మెజార్టీ, మొత్తం నియోజకవర్గ ఫలితాల్లో కీలక పాత్ర పోషించడం ఇదే కారణం. ఈ నేపథ్యంతో సర్పంచ్ ఎన్నికలు ప్రారంభమైన తర్వాత మండలవ్యాప్తంగా రాజకీయాలు వేడెక్కాయి. ఒకే పార్టీలో రెండు వర్గాలు బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ రూపుదాల్చింది. “నేనంటే నేను సై” అని ప్రతి అభ్యర్థి ధీమాగా ముందుకు రావడంతో ఎన్నికల హోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది. మరోవైపు బీజేపీ తరఫున యువత తెగ కోలాహలం చేస్తూ రంగప్రవేశం చేయడంతో పోటీ రసవత్తరంగా మారింది. గుర్తులు రాకముందే ఓటర్ల నాడిని అంచనా వేయడానికి అన్ని వర్గాల అభ్యర్థులు చురుగ్గా ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తరఫున అరిగే ధర్మతేజ సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక కావడం గ్రామ యువతలో కొత్త ఉత్తేజాన్ని తీసుకొచ్చింది. యువకుల మద్దతు పెరుగుతుండడంతో ధర్మతేజ ప్రచారం రోజురోజుకు వేగం పుంజుకుంటోంది. గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాలు, యువతకు అవకాశాలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని ఆయన ప్రజల్లోకి వెళ్తున్నారు. అరిగే ధర్మతేజ బరిలో నిలవడం అపోజిషన్ వర్గాల్లో కదలికలను మరింత వేగవంతం చేసిందని గ్రామస్తులు చెబుతున్నారు. మూడు వర్గాలు నమ్మకంతో, ధీమాతో ప్రచారంలో దూసుకెళుతుండటంతో బీర్కూర్‌లో ఈసారి సర్పంచ్ ఎన్నిక మరింత ప్రతిష్టాత్మకంగా మారింది. ఓటరు మహాశయుల నిర్ణయమే తుది అని భావిస్తున్న ప్రజలు, ఎవరి ప్రకటనలు, ఎవరి కృషి కచ్చితంగా నమ్మించే దిశగా ఉంటాయో అన్న ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

## శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



**సదాశివనగర్ డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ప్రెసిడెంట్ ఆఫీసర్ శిక్షణ కేంద్రాన్ని, మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఎన్నికల విధులకు వచ్చిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకొ వలసిందిగా తెలిపారు.


## పగిలిన పైపు వంగిన పోలు



**ధర్పల్లి :డిసెంబర్ 8/(ప్రజాజ్యోతి)** వరదల వల్ల విద్యుత్ స్తంభాలు పడిపోయిన వాటిని సరి చేయలని కొత్త పోల్ వేయడానికి పూనుకున్న విద్యుత్ శాఖ దాంట్లో భాగంగా బద్ది సురేష్ అనే వ్యక్తి పొలంలో ఒక పోల్ వేశారు అది రైతు వ్యవసాయ పొలాలకు నిరు అందించే పైప్లైన్ పైనే పడ్డది అయితే ధ్వంసమైన పైప్ నుండి నీరు రావడం వల్ల కరెంటు వారికి ఎంత తెలియజేసిన వాళ్ళు పట్టించు కోకపోతే సొంతంగా రైతే తవ్వి పైపును సరి చేసుకున్నాడు అందులో భాగంగానే పోల్ వంగినట్టు కనిపించడం మూలంగా వారికి ఎన్ని ఎన్నిసార్లు చెప్పినా వస్తున్నామంటూ రాకపోవడం వల్ల రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు స్తంభం పడిపోయి ఏ నష్టం జరిగినా ధర్పల్లి సబ్‌స్టేషన్ వారే బాధ్యత వహించాలి.

## గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు అడుగులు

### – సర్పంచ్ అభ్యర్థి రేంజర్ల అనిల్‌కు గ్రామస్తుల మద్దతు





**బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్08 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలంలోని బరంగి ఏడిగి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి రేంజర్ల అనిల్ ప్రజాసేవ ధ్యేయంగా నిరంతరం ప్రజల్లో కలిసిపోతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. “ఎన్నికలు వస్తాయి... పోతాయి... కానీ శత్రుత్వాలు వద్దు, గ్రామం అభివృద్ధి చెందాలి” అనే మాటలను నమ్మిన అనిల్, గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు. అనిల్ ఐసీఐసీఐ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా మంచి స్థిరమైన ఉద్యోగం చేస్తున్నప్పటికీ, తన గ్రామానికి ప్రత్యక్షంగా సేవ చేయాలనే ఆత్మీయ కోరికతో ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ బరిలోకి దిగారు. గ్రామస్థుల ఆపదలో ముందుండి సహాయం చేయడం, ప్రతి కుటుంబంతో సన్నిహితంగా ఉండడం ద్వారా ప్రజల మనసు గెలుచుకుంటున్నారు. గత ఎన్నికల్లో కేవలం రెండు ఓట్ల తేడాతో ఓడిపోయినా, పట్టు వదలని నాయకుడిగా ఐదు సంవత్సరాలు అపోజిషన్‌లో ఉన్నప్పటికీ ప్రజలకు సేవలు అందించడం ఆపలేదు. రాజకీయాల్లో ప్రతి ఐదేళ్లకొకసారి మాత్రమే కనిపించే నాయకుల మాదిరి కాకుండా, రేంజర్ల అనిల్ ప్రతి రోజు ప్రజల్లోనే ఉండి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ప్రయత్నించడం గ్రామస్తులను ఆకట్టుకుంది. గ్రామంలోని అభివృద్ధి, పారదర్శకత, సేవే లక్ష్యం అంటూ ముందుకు సాగుతున్న రేంజర్ల అనిల్‌ను ఈసారి గెలిపించాలనే సంకల్పంతో గ్రామస్థులు ముక్తకంఠంతో ముందుకు వస్తున్నారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి సేవలు అందించే నాయకుడే కావాలని ప్రజలు అభిప్రాయపడుతున్నరాన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న స్టూల్ గుర్తు

### – అభ్యర్థి నవీన్



**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామంలో గల 10 వ వార్డులో దూసుకుపోతున్న స్టూల్ గుర్తు అభ్యర్థి హన్మయొల్ల నవీన్,10 వార్డ్ అభ్యర్థిగా గెలిపించి న నుండి అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకడం జరుగుతుంది. అని నవీన్ వార్డు సభ్యులకు ఇంటింటికి వెళ్లి చెప్పడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అట్లాగే వార్డులో నీటి సమస్యలు, రోడ్డు సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఒక మేనిఫెస్టోను తయారు చేసుకుని ఉన్నానని గెలిచిన వెంటనే ఆ యొక్క సమస్యలన్నింటికి తీరుస్తాను, అని నవీన్ వార్డు మెంబర్ సభ్యులందరికీ మాట ఇవ్వడం జరిగింది.10 వ వార్డు అభివృద్ధికి ఎంతైనా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ప్రజలందరూ నమ్మకం ఉంచి కచ్చితంగా మిమ్మల్ని గెలిపించే పనిగా కంకణం కట్టుకున్నట్టుగా వార్డు సభ్యులందరు మాటి ఇవ్వడం జరిగింది. నవీన్ మాట్లాడుతూ మీ నమ్మకాన్ని ఎప్పుడు కూడా వొమ్ము చేయనని మాటిస్తూ ఎల్లప్పుడూ మీ ప్రేమానురాగాలు అట్లాగే ఆశీస్సులు నాపై ఉండాలని కోరుకుంటూ 10 వ వార్డు అభ్యర్థి హన్మయెల్ల నవీన్ కోరుకోవడం జరిగింది.

# ప్రజాదరణతో సర్పంచ్ అభ్యర్థి ప్రచారం




వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 08 స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న పోతరాజు కుమార్ గ్రామంలో విస్తృతంగా ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామస్తులను కలుసుకుంటూ తమ సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలను వివరించారు.ఈ సందర్భంగా పోతరాజు కుమార్ మాట్లాడుతూ.. నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, పారదర్శకమైన పాలన, శుభ్రమైన గ్రామం, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధి ఇవే నా లక్ష్యం అని తెలిపారు.గ్రామంలో రోడ్లు, కాల్వలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు అయన పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయక సంఘాల బలోపేతం, పేద కుటుంబాలకు సహాయక కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల్లో పోతరాజు కుమార్ బలమైన పోటీదారుగా నిలిచే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అవకాశం ఇవ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

### – యూసఫ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల సంగారెడ్డి



జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడు మండల యూసుఫ్ పూర్ గ్రామ అభ్యర్థి ఒక్కసారి అవకాశం ఇవ్వండి నిష్పక్షపాతంగా మీలో ఒక్కడిగా పనిచేస్తానని సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల సంగారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. యూసుఫ్ పూర్ గ్రామ అభివృద్ధి చెందలంటే మార్పు అనేది కచ్చితంగా ఉండాలని ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇష్టం లేకున్నా రాజకీయం కచ్చితంగా అందరూ పోటీ చేయాలని విజ్ఞప్తితో ముందుకు వస్తున్నానని ఈ ఎన్నికల్లో రాజకీయా లను పక్కనపెట్టి నన్ను ఆశీర్వదిస్తే అందరికీ సేవకుడిగా పనిచేస్తానని పట్లోళ్ల సంగారెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

# ప్రపంచ శాంతి కోసమే క్రిస్మస్ వేడుకలు

### – క్రిస్మస్ వేడుకలకు సిద్ధమవుతున్న మెథడిస్ట్ చర్చి



నారాయణఖేడ్ డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని , జిల్లా అధికారి రివరెండ్ కె మార్క్ గారి మార్గదర్శకత్వంలో , జిల్లా డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో , పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జిల్లా లే లీడర్ జిమ్మీ కిరణ్ , సెక్రటరీ రివరెండ్ ఎస్ జైరాజ్ , డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సతీష్, లాజర్ , అరుణ్ , మరియు దేవిడ్ , పాస్టర్ శ్యామ్ , పాస్టర్ దాసు, ప్రేమ్, సోలమన్ తదితరులు పాల్గొన్నారు.డిసెంబర్ 18, 19 తేదీల్లో మెథడిస్ట్ మిషన్ కాంపౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉదయం 8 గంటల నుంచే మ్యాచ్‌లు ప్రారంభమవుతాయని, ఆటగాళ్లకు మధ్యాహ్న భోజనం మరియు పానీయాలు సిద్ధం చేస్తామన్నారు. ప్రతి జట్టుకు 1100 ఎంట్రీ ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. విజేతలకు ట్రోఫీలతో పాటు ప్రైజ్ మనీ అందజేయనున్నట్లు కమిటీ తెలిపింది.అలాగే డిసెంబర్ 20న మధ్యాహ్నం 12 గంటల నుంచి క్రిస్మస్ పాటల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ పోటీల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రిస్మస్ కార్యక్రమం డిసెంబర్ 20, 2025 సమయం సాయంత్రం 6:00 %జు%ఎ ఉంటుందని తెలిపారు క్రిస్మస్ వేడుకలను వైభవంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వివరాలకు జిల్లా లే లీడర్ జిమ్మీ కిరణ్, సెక్రటరీ జైరాజ్ గార్లను సంప్రదించాలని కోరారు.

# "ఆదరిస్తే సేవ చేస్తా"

### – దుద్దెడ సర్పంచ్ అభ్యర్థి ఆరేపల్లి శ్రీనివాస్

కొండపాక డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):- దుద్దెడ గ్రామ ప్రజలు ఆదరిస్తే సేవ చేయడానికి ముందుంటానని, దుద్దెడను అభివృద్ధి దిశలో నడిపించేందుకు తన పూర్తి శక్తి సామర్థ్యాలను వినియోగిస్తానని సర్పంచ్ అభ్యర్థి ఆరేపల్లి శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో ఏళ్ల తరబడి పరిష్కారం కాని పలు సమస్యలను ఎత్తి చూపుతూ ఆయన మాట్లాడారు. దుద్దెడలో డ్రైనేజీ అసౌకర్యం, తాగునీటి సమస్య, వీధి లైట్ల లోపం, కాలువల శుభ్రత లేకపోవడం వంటివి ఇప్పటికీ గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నాయన్నారు. చిన్న సమస్యలు కూడా పెద్దవిగా మారే పరిస్థితి నెలకొన్నా, ఇప్పటి వరకు సరైన దృష్టి పడలేదని పేర్కొన్నారు. గ్రామంలోని రైతుల కోసం సాగునీటి సౌకర్యాలు, రేషన్, వృద్ధులు%-%వికలాంగులకు ప్రభుత్వ సేవలు చేరేలా పద్ధతిగా వ్యవస్థను నిలబెట్టడం తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, మహిళలకు స్వయంసహాయ సంఘాల ద్వారా ఆదాయావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. "ప్రజలు ఆశీర్వదిస్తే ప్రతి ఇంటి సమస్యను నా సమస్యగా భావించి, దుద్దెడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా" అని ఆరేపల్లి శ్రీనివాస్ వ్యక్తం చేశారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న అంబటి భాస్కర్



సిద్దిపేట అర్బన్ , డిసెంబర్ 08 , (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు వేడెక్కుతున్నాయి.సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంబటి భాస్కర్ గౌడ్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు .అభ్యర్థి అంబటి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యమన్నారు. తాగునీరు, రహదారులు, శానిటేషన్, యువతకు ఉపాధి అవకాశాల ఇవన్నీ ప్రాధాన్యంగా తీసుకొని పని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇంటింటికి తిరిగి అభ్యర్థి అభివృద్ధి సంకల్పాన్ని వివరించారు.

# మీ మొబైల్ పోయిందా? ఆందోళన చెందవద్దు!

### – సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రూ.15 లక్షల విలువ గల 110 మొబైల్ ఫోన్ల రికవరీ బాధితులకు అందజేత

### – జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు





మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 08 : మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ%" %ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో మొబైల్ ఫోన్ కీలకపాత్ర పోషిస్తోందని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, సోషల్ మీడియా అకౌంట్లు, ఫోటోలు, కాంటాక్ట్స్ వంటి ముఖ్యమైన డేటా ఉంటుందని గుర్తుచేశారు. ఫోన్ పోయినప్పుడు లేదా చోరీకి గురైనప్పుడు ప్రజలు ఆందోళన చెందకుండా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, సి ఈ ఐ ఆర్ పోర్టల్ (%ఎఃఎ,ఎఐఆ.ర్రజీ.అఅ%) లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల జిల్లాలో పోగొట్టుకున్న రూ.15,34,000 విలువగల 110 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 1,734 మొబైల్ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకొని బాధితులకు అందించామని ఎస్పీ తెలిపారు.తమ కోల్పోయిన ఫోన్లు తిరిగి రావడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ సాయంతో పోయిన ఫోన్లను గుర్తించడం చాలా సులభమని, ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో సి ఈ ఐ ఆర్ కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించి శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. ఫోన్ పోయిన సందర్భంలో నిర్లక్ష్యం చేస్తే వ్యక్తిగత సమాచారం దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దొంగిలించిన ఫోన్లు నేరాలకు ఉపయోగించే అవకాశం ఉన్నందున సి ఈ ఐ ఆర్ లో నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. సెకండ్‌హ్యాండ్ ఫోన్లు కొనే ముందు అవి చోరీకి గురైనవో కాదో తప్పనిసరిగా చెక్ చేయాలని సూచించారు.ఎవరికైనా మొబైల్ ఫోన్ దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. వీక్ పాస్‌వర్డ్‌ల వలన ఫోన్లు సులభంగా అన్‌లాక్ అయ్యి బ్యాంకింగ్ యాప్‌లు, యూపీఐ, వాట్సాప్ వంటి యాప్‌లలోని డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉ ందన్నారు. మొబైల్ పోయిన వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేసి యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేయించుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో మొబైల్స్ రికవరీలో సాంకేతిక నైపుణ్యం ప్రదర్శించిన ఐటీ కోర్ టీమ్ కానిస్టేబుల్స్ విజయ్, వెంకట్ గౌడ్, మహేందర్ గౌడ్, అలాగే వివిధ పోలీస్ స్టేషన్లలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేసి, రివార్డ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ మహేందర్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి , ఐటీ కోర్ సిబ్బంది, సిఈ ఐఆర్ పోర్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక శాఖ అధికారులు టోకెన్ నెంబర్ల జాబితా విడుదల చేయాలి

### – టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



మెదక్ (ప్రజాజ్యోతి) ఆర్థిక శాఖ అధికారులు ఉద్యోగులకు నవంబర్ నెల విడుదల చేసిన 707.30 కోట్ల ఉ ద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిల టోకెన్ నెంబర్ల జాబితా విడుదల చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘ భవనంలో ఉద్యోగులతో కలిసి మాట్లాడారు. ఉద్యోగులకు రావలసిన ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న బకాయిలు ప్రతినెల 700 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క నవంబర్ నెలకు సంబంధించిన 707. 30 కోట్ల ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక శాఖ అధికారులు మాత్రం విడుదల చేయడంలో అక్రమాలు జరిపి ఉ ద్యోగులకు రావలసిన సొమ్ములో కమిషన్ కక్కుతితో కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించారని, ఉద్యోగులకు మాత్రం కనీసం 200 కోట్లు కూడా చెల్లించకుండా ఆర్థిక శాఖ అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని ఆర్థిక శాఖ సిబ్బంది బహిర్గతం చేయడం ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు విడుదల చేయవలసిన సొమ్ము వాయిదా పద్ధతిలో చెల్లించి వారి సమస్యలు తీర్చే విధంగా ప్రయత్నిస్తుందని అధికారులు మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి వారిపై నిఘ పెట్టాలని కోరారు. అనేకమంది విశ్రాంత ఉద్యోగులు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునేందుకు డబ్బులు లేక మరణిస్తున్న సంఘటనలు చూస్తున్నామని, ఉ ద్యోగులకు రావలసిన సొమ్మును విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించి కమిషన్ కోసం సొమ్మును దారి మళ్లించిన అధికారులపై ప్రభుత్వం వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకొని ఆర్థిక శాఖ నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ నెలలో విడుదల చేసిన సొమ్ము టోకెన్ నెంబర్ల జాబితా విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న ఉ ద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేసి ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

# మళ్లీ మోసపోవద్దు..

### – సర్పంచ్ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

### – బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

### – బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





పాపన్నపేట మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 08: కాంగ్రెస్ పార్టీ మాయమాటల లకు ప్రజలు మరోసారి మోసపోవద్దని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్,వార్డ్ స్థానానికి బరిలో ఉన్న అభ్యర్థుల కోడపాక సర్పంచ్ అభ్యర్థి గౌరీగారి. పంకజ కాశీనాథ్, శేరిపల్లి సర్పంచ్ అభ్యర్థి లావణ్య నర్సింలు, బాచారం సర్పంచ్ అభ్యర్థి సొంగ. పవిత్ర దుర్గయ్య తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... పల్లెల ప్రగతి కోసం నిస్వార్థంగా పనిచేసేవరో ఆలోచించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలకు జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పంచాయతీ ఎన్నికలున్నా యని గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు, కానీ, పట్టణాల్లో ఎన్నికలు లేవని మహిళలు ఇవ్వలేదన్నారు. ఓట్ల కోసమే చీరలను అందించిన విషయాన్ని మహిళలు గ్రహించాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలను ఆదర్శంగా నిలిపారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం రెండేళ్లలో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజల ఓట్లను దండుకొని ఆ తర్వాత మొండి చేయి చూపిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రజలను వంచించిన ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ సర్పంచ్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి చెప్పాలని కోరారు. సూచించారు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో కోడపాక మాజీ సర్పంచ్ లు సంగప్ప ,వెంకట్ రాములు మాజీ ఎంపీటీసీ చారి,నాయకులు దుర్గయ్య దత్తు,శ్రీనివాస్ గౌడ్ , బాలయ్య, దావిద్,చాన్ బాషా, సాయి వర్ధన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శాంతి భద్రతల కోసం

# కోమురవెల్లి పోలీసులు పటిష్ట చర్యలు

### – 52 మంది సమస్యాత్మక వ్యక్తులపై బైండోవర్




కొమురవెల్లి, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):- గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజలు ఎటువంటి ఒత్తిడులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించేలా శాంతి%-%భద్రతల చర్యలను కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పటిష్ఠంగా అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే అవకాశం ఉన్న, పూర్వంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ 52 మందిని గుర్తించి, 126 %బీఎన్ఎ% సెక్షన్ ప్రకారం బైండోవర్ చర్యలు చేపట్టింది. ఎస్సై తోట మహేష్ వివరాల్లో తెలిపిన ప్రకారం, ఎన్నికల నాటికి శాంతి భద్రతలకు ముప్పు కలిగించే రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తులకు బైండోవర్ నోటీసులు జారీ చేసి, తహసీల్దార్ సమక్షంలో బాండ్లు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుని ప్రభుత్వాలు, వివాదాలు సృష్టించే చర్యలు సహించబోమని, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతి వాతావరణం నిలిపేందుకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు మొబైల్ పెట్రోలింగ్, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో బెదిరింపులు, మద్యం లేదా డబ్బు పంపిణీ వంటి అక్రమ చర్యలు గమనించిన ప్రజలు వెంటనే కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఫోన్: 8712667475 లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# హామీల బరిలో సర్పంచ్ అభ్యర్థి

### – కేబుల్ ఆపరేటర్ నీలి బిక్షపతి

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మండలంలోని నత్నాయపల్లి గ్రామానికి చెందిన కేబుల్ ఆపరేటర్ నీలి బిక్షపతి స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ పదవికి పోటీ చేస్తూ తన మేనిఫెస్టోతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు.



ఈ సందర్భంగా తన మేనిఫెస్టోలోని అంశాల గురించి వివరిస్తూ మాట్లాడారు.. గ్రామ అభివృద్ధిలో భాగంగా మెరుగైన పారిశుధ్యం, ప్రతి వీధికి సీసీ రోడ్లు నిర్మాణం, గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు, మహిళలకు టైలరింగ్ శిక్షణతో పాటు కుట్టుమిషన్లను పంపిణీ, వీటితోపాటుగా గ్రామ ప్రజలకు 5 ఏండ్ల వరకు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఒక అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

## క్రిస్టియన్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో టీపీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత...




బాలాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ ప్రజా భవన్ లో నిర్వహించిన యునైటెడ్ క్రిస్టియన్ చర్చేస్ అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ (యుసీసీఏ) ఏర్పడి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ మరియు గ్రాండ్ క్రిస్టమస్ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసుప్రభును ప్రార్థిస్తున్నాను. క్రిస్టియన్ సాంప్రదాయం తారతామ్యాలు లేకుండా స్నేహభావంతో అందరూ కలిసి ఉండే గొప్ప ఆచారమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు బాలకృష్ణ, లక్కిశెట్టి మనోహర్, ఇమాన్యుయల్, జాషువా, జయరాజ్, మునియా మోసెస్, లాజర్ నాయక్, అరుణ జ్యోతి, కిషోర్, క్రిస్టమస్ సెలబ్రేషన్ ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపెవ్వరు ఆపలేరు

- సర్పంచ్‌ల ఏకగ్రీవంతో ఓరువలేని బిఆర్ఎస్
- పదేండ్ల ప్రజల గోస రెండేళ్లలో తూడ్చి వేశాం
- సంగెం కలాన్ అభ్యర్థి భాగ్యలక్ష్మి గెలుపు ఖాయం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





తాండూరు డిసెంబర్ 8 ప్రజాజ్యోతి : ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపును ఎవరు కూడ ఆపలేరని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. తాండూరు మండలం సంగెం కలాన్ లో జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సోమవారం రోజు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ ఎస్ పార్టీ రాక్షస పాలన అంత మొందించామని గుర్తుచేశారు. అబద్దాలు చెప్పడం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో లేదని అది బిఆర్ఎస్ నాయకులకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే విధంగా అభివృద్ధి చేశామని చెప్పారు. ఈనెల 11న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సంగెంకలాన్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా పోటీచేస్తున్న భాగ్యలక్ష్మికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మద్దతునిస్తున్న విషయం ప్రజలకు చెప్పాలనే వచ్చామని చెప్పారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సమయంలో సంక్రాతి పండుగకు గంగిరెద్దుల వారు వచ్చినట్లు గ్రామల్లోకి వస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులపై విమర్శలు చేశారు.ఎలాంటి పైరవిలు లేకుండానే అరులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఓ వైపు ప్రవేశ పెడుతూనే, అధికంగా నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు.అదేవిదంగా యువతకు విద్య, ఉదోగ్య ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యేగా ఉంటూ పట్టణంలో బంగ్లా కట్టుకున్నావు కానీ ఒక్క పేదవాడికి కూడా ఇల్లు కట్టించావా అంటూ ప్రశ్నించారు. యువతను చెడు వ్యాసనలకు అలవాటు చేయడం తప్ప, ఒక్కరికైన ఉద్యోగం కోసం ప్రయత్నించారా అంటూ విమర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలోనే ఓ చరిత్ర తిరగరాసినట్లు ఎన్నడూ లేని విధంగా 25 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం చేశామని చెప్పారు. గతంలో ఎన్నికలు వచ్చాయంటే గ్రామల్లో వర్గపోరుతో విభేదాలు సృష్టించారు. ఎమ్మెల్యేగా రెచ్చగొట్టడం,కేసులు చేయడం నాకు రాదు రాజకీయాలకు అతీతంగా అందర్నీ సమానత్వంలో చూడడమే మా అలవాటన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, వీరా రెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, పలువురు మహిళలు యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నప్ప గెలుపును ఎవరు ఆపలేరు

- గ్రామ మహిళలు ఏకమయ్యారు విజయానికి దగ్గరయ్యారు
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అభిలాష్ రెడ్డి





తాండూరు డిసెంబర్ 8 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భరిలో ఉన్న వడ్డె చెన్నప్పను గెలిపించాలని గ్రామానికి చెందిన మహిళలు భారీగా తరలివచ్చి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం రోజు నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుయ్యని అభిలాష్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజగ్రామ మహిళాలందరూ కూడ ఒకటయ్యారు విజయానికి దగ్గరయ్యారని చెప్పారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన మహిళలు బ్యాట్ గుర్తును చేత పట్టి కదిలిన ఈ దండు చెన్నప్ప విజయానికి నాంది పలుకుతుందన్నారు. గ్రామానికి చెందిన వడ్డే చెన్నప్పకు మద్దతుగా తరలివచ్చిన మహిళలు వేసే ప్రతి ఓటుతో విజయ దంకా ముగించడమేనని గుర్తు చేశారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో అధికారులు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రజల కోసం నిరంతరం పని చేస్తారని చెప్పారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక సేవకుడిగా గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పని చేస్తానని చెప్పారు. అంతే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని కూడ అరులైన ప్రజలకు అందే విధంగా తన వంతుగా ముందుండి పని చేస్తానని చెప్పారు. గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకుని రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పలు వార్డులకు చెందిన అభ్యర్థులు శామప్ప,కే శ్రీనివాస్,వెంకట ప్ప,లాలు, సఫియా,రాగని జ్యోతి,కమల మ్మ, లలిత లను గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు,మహి ళలు,యువకులు పాల్గొన్నారు.

# విత్తనాల ముసాయిదా బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు పత్రాల దహనం

- ఆహార భద్రతను, విత్తన స్వావలంబనను దెబ్బతీసేలా విత్తన బిల్లు
- విత్తన చట్టంతో రాష్ట్రాల హక్కుల హరణ
- విత్తన ముసాయిదా బిల్లు ప్రతుల దహనం
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్




కొడంగల్ డిసెంబర్ 8 ప్రజాజ్యోతి : ఆహారభద్రతను, విత్తన స్వావలంబను దెబ్బతీసేలా విత్తన ముసాయిదా బిల్లు ఉందనీ, ఆ చట్టంతో రాష్ట్రాల హక్కులు హరించడబడుతాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు, సోమవారం కోడంగల్ లోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ముసాయిదా బిల్లు కాపీలను దహనం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 12న వ్యవసాయ, రైతు సంక్షేమ కేంద్ర మంత్రిత్వ శాఖ డ్రాఫ్ట్ విత్తనాల బిల్లు-2025ను ప్రకటించిందనీ, డిసెంబర్ 11, 2025 వరకూ ప్రజా అభిప్రాయాలను ఆహ్వానించిందని తెలిపారు, ఈ బిల్లు 1966 విత్తనాల చట్టాన్ని రద్దు చేసి, కఠినమైన నాణ్యత నియంత్రణలు, ప్రధాన తప్పులకు మాత్రమే శిక్షలతో విత్తన నియంత్రణ వ్యవస్థను ఆధునికీకరించాలను కుంటుందని పేర్కొన్నారు, భారత విత్తన రంగంపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని పెంచేలా ప్రమాదకరంగా బిల్లు ఉందన్నారు, మార్కెట్లో చవకగా, నాణ్యమైన విత్తనాలు సమయానికి లభించే విధంగా హామీ లేదని తెలిపారు, విద్యుత్ సవరణ బిల్లు ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ బిల్లు నిబంధనలు, ముఖ్యంగా పలు డిస్కమ్‌లు ఒకే ప్రాంతంలో పనిచేయడం, క్రాస్ సబ్సిడీలు తొలగించడం వంటివి రైతులకు, సామాన్య ప్రజలకు నష్టం చేకూరుస్తాయని వినాశకరమైన బిల్లు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బి.బాబు. లాలయ్య. చంద్రయ్య. సావిత్రమ్మ. మై బాల్లి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- మల్కాపూర్ వార్డులో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే
- 10 లక్షల నిధులతో నిర్మించబోయే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





చేవెళ్ల డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి) : పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మల్కాపూర్ వార్డులో సద్దుల ఈశ్వరమ్మ కు ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. గృహ ప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదవాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇళ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని, ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

**సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన :** 10 లక్షల నిధులతో గ్రామంలో నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యాదయ్య,స్థానిక నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ, జనార్ధన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్, యాదిరెడ్డి, మాధవరెడ్డి, మాణిక్య రెడ్డి, రవీందర్, ఎండి ఖదీర్, శేఖర్ రెడ్డి, నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు పెరుగుతున్నాయ్

- భయపెట్టే రాజకీయాలు మానుకోవాలి
- గ్యారెంటీల మాయలో పడ్డ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మేస్థితిలో లేరు
- తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





బషీరాబాద్, డిసెంబర్ 8 ప్రజాజ్యోతి : తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం రోజు బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్, మల్కన్ గిరి, నవల్గా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టడం కోసం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలుగా మిగిలాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందన్నారు. పల్లెల్లో బెదిరింపు రాజకీయాలు పెరిగిపోతున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల స్టంట్‌లో భాగమే ఇందిరమ్మ ఇండ్లు అని విమర్శలు చేశారు. గ్రామానికి ఒకటో, రెండు ఇండ్లు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న గారడిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నా రు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు.420 హామీలు ఇచ్చి గద్దెనక్కి ఇప్పుడు వాటి ఉసేత్తకుండా ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. గ్రామాల్లో విద్యుత్ సరఫలో అంతరాయం ఏర్పడిన కూడ పట్టించు కునే వారే లేరని చెప్పారు. ప్రజలకు మంచినీటి సరఫరా కాక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలకు వస్తే నిలదీయండి అని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తాండూరులో కొత్త సంస్కృతికి తెర లేపారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదరించండి.. సేవకుడిగా పనిచేస్తా

- కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి
- సింగప్పగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ అలీ





చేవెళ్ల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి) : గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్‌గా గేలిపిస్తే గ్రామానికి సేవకుడిలా పనిచేస్తానని సింగప్పగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ అలీ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సింగప్పగూడ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్ల ను కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో మంచినీటి సరఫరా, వీధిలైట్లు, సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేసి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు అవకాశం ఇవ్వాలని అలీ ప్రజలను కోరారు.

# మాజీ కెప్టెన్ ఇంట్లో దోపిడీ - ఐదుగురు అరెస్ట్, ఎనిమిది మంది పరారీ



### దోపిడీ కేసును ఛేదించిన టాస్క్ ఫోర్స్, నిందితుల అరెస్ట్



బోయిన్ పల్లి, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) : సికింద్రాబాద్ కార్ఖాన పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల విశ్రాంత కెప్టెన్ ఇంట్లో చోటుచేసుకున్న దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతో పాటు, వారి వద్ద నుండి రూ.10 లక్షల విలువైన 73 గ్రాముల బంగారు ఆభరణాలు, 23 గ్రాముల వెండి ఆభరణాలు, రోలెక్స్ గడియారం, రూ.43 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసినట్లు హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రాఘునాథ్ తెలిపారు. గన్‌రాక్ ఎన్‌క్లేవ్‌లో ఉన్న మాజీ కెప్టెన్ ఇంట్లో పని చేస్తున్న నేపాల్‌కు చెందిన రాజ్ బహదూర్ షాహీ, రేఖా దేవి దంపతులు మరికొందరితో కలిసి గత నెల 15న రాత్రి ఇంటిలోనే మాజీ కెప్టెన్‌ను తాళ్లతో కట్టేసి విలువైన వస్తువులు దోపిడీ చేసి పరారయ్యారు. ఘటన తరువాత సీపీ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి ఆరుగుంపులతో ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీసీపీ తెలిపారు.ఇంట్లో పని చేయడానికి ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా వచ్చిన రాజ్ బహదూర్, రేఖా దేవి నిజమైన దంపతులు కారని, తాము దంపతులమని అబద్ధంగా చెప్పి పనిలో చేరినట్లు విచారణలో బయటపడింది. వీరు మరో 11మందితో కలిసి గచ్చిబౌలిలో ముందుగానే సమావేశమై దోపిడీ పథకం సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. దోపిడీ అనంతరం మొత్తం 13మంది చిన్న చిన్న గ్యాంగ్‌లుగా విడిపోయి పారిపోయారు. ప్రధాన నిందితులు రాజ్ బహదూర్ షాహీ అలియాస్ రాజేంద్ర షాహీ, మహేంద్ర బహదూర్ షాహీ అలియాస్ నిమ్ము షాహీ అని పేర్కొన్నారు. వీరితో పాటు గోపాల్, గోర్ఖే బహదూర్, సుభాష్ టమాటలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, రేఖాతో సహా మరో ఎనిమిది మంది ఇంకా పారారీలో ఉన్నారని తెలిపారు. వీరు నేపాల్‌కు పారిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నట్లు డీసీపీ వెల్లడించారు.

## చెత్తని తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు వార్నింగ్

- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ఎల్బీనగర్, డిసెంబర్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి : బి.ఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో పర్యటించడం జరిగింది. కాలనీలో నూతన రోడ్లు, సంక్షేమ సంఘం భవనముకు మరమ్మతులు మరియు కాలనీలో పేరుకుపోయిన చెత్తచెదారాలు తొలగించాలని కాలనీవాసులు కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో చెత్తాచెదారాలను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్,కాలనీ అధ్యక్షులు శ్యామ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కాళేష్, ట్రెజరర్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అరుణ్ మరియు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# కొత్తపల్లి గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవమైన అక్నాపురం బల్వంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...





శంకర్ పల్లి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) : శంకర్ పల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా అక్నాపురం బల్వంత్ రెడ్డి ఏకగ్రీవం కావడంతో ఎమ్మెల్యే కాలే యాదయ్య శుభాకాంక్షలు తెలిపి సోమవారం సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్నాపురం కుటుంబం గ్రామానికి చేసిన సేవలను గుర్తించి గ్రామస్తులు ఆయనను తమ గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని దీంతో ఆయన గ్రామ అభివృద్ధిలో ఇంకా ఉత్సాహంతో ముందుకు సాగి కొత్తపల్లి గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి బాటలు వేసినట్లు అయిందని అన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు తనపై నమ్మకంతో ఏకగ్రీవం చేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు, అక్నాపురం ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి పదవులు లేకున్నా సేవ కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అలాగే ఇప్పుడు కూడా ఇంకామా గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి ముందుంటాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎం. చిన్న నర్సింలు, శంకర్ పల్లి మాజీ చైర్ పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ జె. శ్వేతా పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మహిబూబ్ హుస్సేన్ నాయకులు గులాం నబి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌పులి సంచారం

- **భయం గుప్పిట్లో హర్షికోట అరణ్యం పరిసర గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారుల సూచన**
- **గాలింపు చర్యలు చేపట్టిన ఫారెస్ట్ అధికారులు**

బీర్ పూర్, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి): గత కొద్ది రోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జన్నారం కవ్వాల్ అభయారణ్యంలో పులి సంచరిస్తున్నట్లుగా అటవీ శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ పులి కవ్వాల్ అభయారణ్యం నుండి గోదావరి నది పరివాహక ప్రాంతం మీదుగా జగిత్యాల జిల్లాలోని బీర్ పూర్, సారంగాపూర్‌తో మరియు రాయికల్ మండలాల పరిధిలో ఉన్న హర్షికోట అభయారణ్యంలోకి ప్రవేశించినట్లుగా ఫారెస్ట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా మండలాల్లోని ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

అధికారుల హెచ్చరికలు:

పులి సంచారం నేపథ్యంలో, అటవీ శాఖ అధికారులు స్థానిక ప్రజలను, ముఖ్యంగా పొలం పనులకు వెళ్లే కూలీలను, గొర్రెలు మరియు బర్రెల కాపరులను అప్రమత్తం చేశారు. రైతులు





మరియు కూలీలు పంట చేనులలో ఒంటరిగా పనిచేయవద్దని సూచించారు. పశువుల కాపరులు అడవి అంచులకు వెళ్లవద్దని హెచ్చరించారు. ఎక్కడైనా పులి గాని, దాని పాదముద్రలు గాని కనిపిస్తే వెంటనే స్థానిక ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించవలసిందిగా వారు కోరారు. ప్రజలు గుంపులుగా తిరగాలని, చీకటి పడిన తర్వాత పొలాల వద్దకు లేదా అటవీ ప్రాంతాలకు వెళ్లడం మానుకోవాలని అధికారులు సూచించారు. ప్రజల సహకారంతో పులిని గుర్తించి, తిరిగి అభయారణ్యంలోకి పంపే ఏర్పాట్లు చేస్తామని అధికారులు తెలిపారు. స్థానికులు మరింత సమాచారం లేదా సహాయం కోసం వెంటనే అటవీ శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు.

గాలింపు చర్యలు ముమ్మరం :

ధర్మపురి రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్ సూచన మేరకు అధికారులు గోదావరి తీరప్రాంతాలలో మరియు పరిసర అటవీ ప్రాంతాలలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పులి జాడను గుర్తించేందుకుహా హాతనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గాలింపు కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారం బీట్ ఆఫీసర్లు కిరణ్, శ్రీనివాస్, నవీన్ మరియు బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

## సిరికొండ గెలుపు బాటలో ముదాం రవి

**-ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలంటున్న ప్రజలు**

**- విజయ యాత్రలా.. ప్రచార యాత్ర**

కథలాపూర్, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదాం రవిని గెలిపించుకునేందుకు ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలంటూ గ్రామంలో ప్రజలు విజయ యాత్రలా.. ప్రచార యాత్ర నిర్వహిస్తున్నారు. కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ముదాం రవి సోమవారం



జోరుగా ప్రచారం కొనసాగించారు. యువత, గ్రామస్తులంతా ఏకమై ముదాం రవి తరపున ప్రచారం చేస్తుండడం విశేషం. గ్రామంలో ప్రచార యాత్ర విజయయాత్రను తలపిస్తుంది. ప్రతి గడపగడపకు ప్రచారం చేస్తూ దూసుకు వెళ్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన గెలుపే చూడాలంటూ అందరి నోట చర్చ జరుగుతుంది. ముదాం రవి గత సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యర్థిపై స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన ఆత్మవిశ్వాసం తగ్గలేదు. కరోనా వంటి విపత్కర సమయాల్లో గ్రామంలో చేసిన సేవను గుర్తు చేసుకుంటున్నారు. అలాంటి సేవా కార్యక్రమాలు గెలుపుకు బాటలని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అందరి ఆశీస్సులతో అవకాశం కల్పించాలని, ప్రతి ఇంటి పెద్ద కొడుకులా అందరికీ అండగా ఉంటానని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంగ రం గుర్తుకు ఓటెయ్యాలని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రవరం ఏకగ్రీవ వార్డు సభ్యులు,పలువురు నాయకులు

వేములవాడ డిసెంబర్ 7:ప్రజాజ్యోతి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు,ఇటీవల ఏకగ్రీవం అయిన వార్డు సభ్యులు మహేష్,సంపత్ లు సుమారు 25





మందితో కలిసి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్%ఎశ్రీఖ% సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నఅభివృద్ధిసంక్షేమపథకలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారుప్రస్తుతం

జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచినగుర్తుల అభ్యర్థులకు కేటాయించిన ఓటు వేసి గెలిపించాలని కోరారు తనకు చేయి తిరిగిన వారిని గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధిచెందుతాయనితెలిపరు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగి%శీ%దన్నారు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాం తెలిపారు

## తైక్వాండోతో ఆత్మస్థైరం పెంపొందించుకోవచ్చు

- **రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో విద్యార్థులకు బంగారు పతకాలు**
- **కనగర్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం వినోద్ కుమార్**

కోనరావుపేట: డిసెంబర్.08(ప్రజా జ్యోతి) తైక్వాండోతో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పాటు క్రమశిక్షణ పెంపొందించుకోవచ్చని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వేములవాడ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వీర కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో



నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో మండలంలోని కనగర్తి జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన శరణ్య,పల్లవి, వైష్ణవి, రుచిత,వర్ష,నిత్య,రేష్మ,వైష్ణవి, నక్షత్ర,రచన విద్యార్థులు కుమిటి విభాగంలో 10 బంగారు పతకాలు సాధించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. బాలికలు తైక్వాండో నేర్చుకోవడంతో మానసిక దృఢత్వంతో పాటు తెగింపు వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాతోని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ ఏం.శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఏ. కనకయ్య, శ్రీనివాస్ విద్యార్థులు ఉ న్నారు.

## జాతీయ స్థాయి జంబోరిలో జ్యోతి స్కూల్ విద్యార్థుల స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతిభ

జగిత్యాల టౌన్, డిసెంబర్08, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్




ఐఐటీ అకాడమీ కి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గత నెల నవంబర్ 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో లో నిర్వహించిన 19 వ జాతీయ జంబోరి లో పాల్గొన్నరని పాఠశాల డైరెక్టర్, జగిత్యాల జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు తెలిపారు.జాతీయ స్థాయి జంబోరి కార్యక్రమంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ లోని లక్నో లో వికాసిత్ యువ వికాసిత్ భారత్ అనే నినాదం తో నిర్వహించిన జంబోరి క్యాంప్ కి జగిత్యాల జిల్లా నుండి 16 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ వెళ్లగా జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ నుండి 6 స్కౌట్స్ అండ్ 2 గైడ్స్ పాల్గొన్నారు అని తెలిపారు.స్కౌట్స్ విభాగం నుండి గౌతం కృష్ణ , వరుణ్ తేజ, బద్రీనాట్, వివేక్ , విశ్వతేజ, వశిష్ఠ సాయి, గైడ్స్ విభాగం నుండి కౌశికి, శ్రీనిధి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బిపి ఎక్సర్సైజ్, క్యాంప్ క్రాఫ్ట్, నాటింగ్స్, రంగవల్లి, శారీరిక సామర్థ్యం మొదలగు పోటీలలో పాల్గొన్నారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను చక్కగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ కొలగని మధు సుధన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, స్కౌట్ మాస్టర్ వేంకటేశ్వర్లు, వినోద్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మూడవ రోజు మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం

జగిత్యాల, డిసెంబర్08, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలో ని కరీంనగర్ రోడ్డు ధరూర్ శివారులో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో గత మూడు రోజులుగా అత్యంత





వైభవవో పేతంగా సాగుతున్న మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం, మూడవ రోజు సోమవారం రోజు కళ్యాణమండపంలో భక్తులతో కిక్కిరిసిపోయింది ఈ మహాభారత ప్రవచనాన్ని శృంగేరి శారదాపీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి,సనాతన ధర్మ సవ్యసాచి, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి విపిలికరించి చెప్పుతుండగా భాగవత ప్రవచన జ్ఞాన యజ్ఞం ఎంతో అద్భుతంగా జరుగుతుంది. శాస్త్రి వారు మహాభారతం ను వివరిస్తూ మహాభారతం అంటే మన నిత్యజీవితమే అని అనేక రకాల ఉదాహరణలతో ప్రవచన యజ్ఞం సాగిస్తున్నారు. ధర్మం తప్పి ఎవరికి కీడు చేయవద్దని మనసులో కూడా ఎవరికి కీడు తలపెట్టవద్దని, మహాభారత కథ కూడా ఇదే చెప్తుందని, అన్నారు. వ్యసనం జీవితాలను నాశనం చేస్తుందని, మహాభారతంలో పాత్రలు రుజువు చేస్తున్నాయని, అన్నారు.సోమవారం రోజున పాండవ జననం,కౌరవ జననం, ఘట్టాలను శాస్త్రి శ్రోతలకు కళ్ళకు కట్టినట్టు వినిపించారు. ప్రవచనాలు జరుగుతున్నంత సేపు శ్రోతలు మంత్రముగ్ధులై వింటున్నారు. ప్రతి నిత్యం 1000 మంది కి పై గా వచ్చి మహాభారతం ను వింటున్నారు మహాభారత ప్రవచనం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ అన్న ప్రసాద సేవ కార్యక్రమంలో జగిత్యాల సత్య సాయి సేవ సమితి సభ్యులు ప్రతిరోజు అన్న ప్రసాదములో సేవలందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, శీల శ్రీనివాస్, మార కైలాసం, కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ము సి పట్ల దేవేందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి.

**- ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు.**

**- ఓటర్లలో విశ్వాసం నింపిన ఫ్లాగ్ మార్చ్**

**- డబ్బు-మద్యం పంపిణి చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం**

మల్లాపూర్ డిసెంబర్ 08,ప్రజాజ్యోతి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లు,బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల క్రమశిక్షణ, చట్ట-సౌకర్యాల పరిరక్షణపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలకు సిద్ధమయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం సీఐ అనిల్ కుమార్ నేతృత్వంలో సర్కిల్ పరిధిలోని ముత్యంపేట్, రాఘవపేట్,మొగిలిపేట్,మల్లాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.గ్రామాల్లో పయనించిన పోలీసులు ప్రజలకు శాంతి భద్రతలపై హామీ ఇస్తూ,ఎన్నికల రోజున ఎలాంటి వర్గం లేదా వ్యక్తుల ఒత్తిడికి లొంగవద్దని సూచించారు.ఫ్లాగ్ మార్చ్ సమయంలో పోలింగ్ రోజున చట్టం ఉల్లంఘించేవారిపై వెంటనే సంబంధితులపై కేసులు నమోదు చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు.ఈ



కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు,డబ్బు-మద్యం పంపిణీలు,గుంపులుగా తిరుగుతూ ఉద్రిక్తతలు రేపే చర్యలు గమనించిన కార్యక్రమంలో మల్లాపూర్ ఎస్ఐ రాజు,మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్,ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో అక్రమ మద్యం పట్టుబాటు

ముస్తాబాద్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి): ముస్తాబాద్: గూడెం గ్రామంలో సోమవారం రోజున పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన



పిట్ల దేవేందర్ (30) తండ్రి లక్ష్మయ్య, ముదిరాజ్, గూడెంను ఎస్ఐ సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మొత్తం 9.745 లీటర్ల మద్యం స్వాధీనం కాగా, దాని మొత్తం విలువ రూ. 8,048 గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి**


ముస్తాబాద్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ) ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనను అభివృద్ధి దిశగా పటిష్టంగా నడిపిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులను చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను



ప్రవేశపెట్టినట్టు వివరించారు. వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలతో పాటు, మైల సంఘాల పరిధిలో 18 సంవత్సరాలు నిండి ఉ న్న మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. గ్రామాల అభివృద్ధి వేగవంతం కావాలంటే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని మహేందర్ రెడ్డి అభ్యర్థించారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా ఏకతాటిపై నిలిచి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మరింత బలం చేకూర్చాలని కోరారు. అదే సమయంలో, బీఆర్ఎస్ నాయకులు ఓట్ల కోసం, కమిషన్ల కోసం తప్ప ప్రజల కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. ముస్తాబాద్ మండలంలోని సర్పంచ్ స్థానాలన్నింటిలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు అధిక మెజార్టీతో గెలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## మూడో విడత ఎన్నికలు.. నేడు అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

జమ్మికుంట, డిసెంబర్08 ( ప్రజాజ్యోతి ): మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఈనెల 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీచేసే అభ్యర్థులకు రేపు సాయంత్రం 4తరువాత



గుర్తులు కేటాయించనునట్లు ఎంపీడీఓ రాజేశ్వరరావు తెలిపారు.ఎన్నికల అధికారులు తెలుగు పేర్ల ఆల్ఫాబెటికల్ ఆర్డర్ ప్రకారం గుర్తులు కేటాయించనున్నారు.. దీంతో తమకు నచ్చే గుర్తులు రావాలని బుజ్జగింపు కార్యక్రమంలో అభ్యర్థులు నిమగ్నం అయ్యారు.

## సర్పంచ్ ఎన్నికల్లో168 పోలింగ్ బూతులకు మెటీరియల్ (సామాగ్రీ) సరఫరాకు రెడీ

– ఎంపీడీవో రమాకాంత్ వెల్లడి




**ఖానాపూర్ డిశంబర్ 8 (ప్రజాజ్యోతి) :** సర్పంచ్ ఎన్నికలకు గాను ఖానాపూర్ మండలంలోని 168 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన మెటీరియల్స్ సామాగ్రి రెడీగా ఉన్నాయని ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు ఈ మేరకు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఒక్కో కేంద్రానికి 117 రకాల సామాగ్రి కవర్ స్టాంపులు స్టెబిలైజర్ పిన్నులు ఇంకు సహా పద్ధతిగా ఒకే చోట ప్యాక్ చేసి కేంద్రాల వారిగా రెడీ చేశారు పలువురు సిబ్బందితోపాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు ప్రత్యేక విధులు నిర్వహించి సామాగ్రిని సరాపర చేసేందుకు ఎంపీ ఓ రత్నాకర్ రావు ఆధ్వర్యంలో సిద్ధం చేస్తున్నారు బుధవారం 10న స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఈ సామాగ్రిని ప్రతి బూతుకు సరాపరా చేయడం జరుగుతుందని ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు సంబంధిత పోలింగ్ అధికారులు అసిస్టెంట్ పోలింగ్ అధికారులు తమ ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాల వారిగా తీసుకెళ్లేందుకు గర్ల్స్ హైస్కూల్ కు రావాల్సి ఉంటుందని ఎంపీడీవో అన్నారు సరా ఫరా చేసే సామాగ్రిని క్షుణ్ణంగా పిన్నుతోపాటు ఎంపీడీవో రమాకాంత్ ఆదేశాలతో అన్నింటిని ఒకే చోట చేర్చి సిద్ధం చేశామని ఎంపీ ఓ రత్నాకర్రావు కార్యదర్శి సురేందర్ తదితర సిబ్బంది తెలిపారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ఖానాపూర్ రూరల్ డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో గల 8వ వార్డు దొనికిని వెంకటేష్ అభ్యర్థి గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సోమవారం 8వార్డు కాలనీవాసులను కోరారు. ప్రచారంలో భాగంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ 8 వార్డ్ వార్డులో డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీటి సమస్యలకు సత్వర పరిష్కారం, పచ్చదనం పరిశుభ్రతకు ఎల్లవేళల కృషి చేస్తానని, వీధి దీపాల ఏర్పాటు, కాలనీలో మౌలిక వసతులు కల్పించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి 8 వార్డు మెంబర్గా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

# ఎస్సీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు తీర్చండి

- ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకోని అధికారులు
- ప్రతిరోజు ముగ్గురు టీచర్లు పాఠశాలలో నైట్ స్టే చేయాలంటూ ఇష్టారాజ్యంగా సర్క్యులర్లు జారీ
- ఖండిస్తున్న టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్ ఈ.టి.ఎల్.ఏ.లు
- అరకోర వసతులతో అద్దె భవనాలతో ఇక్కట్లు
- మైనార్టీ గురుకు లాల్లో పాటించిన విధానాన్ని అమలు చేయాలి
- మానసిక ఆందోళనకు గురవుతున్న ఉపాధ్యాయులు
- సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు.




**ఖానాపూర్ డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎంతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ఎస్సి పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమస్యల వలయంలో కొట్టుమిట్లాడు తున్న వారి సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు ప్రస్తుతం అమల్లో ఉన్న అశాస్త్రీయమైన, నూతన జాతీయ విద్యా విధానానికి విరుద్ధంగా ఉన్న టైం టేబుల్ను సవరించి 9:00 నుంచి సాయంత్రం 4:30 వరకు మార్చాలంటూ ఉద్యోగ సంఘాలు ఎన్నో సార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఆయినా అధికారులు టైం టేబుల్ మార్చ దంలేదని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ (ముఖ గుర్తింపు హాజరు) అమలు చేయాలంటూ అధికారులు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారని గత నాలుగు రోజులుగా అమలు జరుగుతుందన్నారు టైం టేబుల్ సవరించి ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలంటూ ఉద్యోగులు కోరుతున్నారు. మరోవైపు ప్రతిరోజు ముగ్గురు టీచర్లు పాఠశాలల్లో నైట్ స్టే చేయాలంటూ సోమవారం జోనల్ తోపాటు జిల్లా అధికారులతో జరగబోయే జూమ్ మీటింగ్ ఎజెండా పాయింట్స్ లో పేర్కొన్నారని అన్నారు. అరకొర వసతులతో అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలో ఇది సాధ్యం కాదంటూ ఉపాధ్యాయులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మైనార్టీ గురుకులాలలో అమలవుతున్న విధంగా టైం టేబుల్ సవరించడం నైట్ స్టే డ్యూటీ చేసిన ఉపాధ్యాయులను మరుసటి రోజు ఉదయం 9 గంటలకు ఇంటికి పంపే విధంగా ఎస్సీ గురుకుల పాఠశాలల్లో సైతం ఉత్తర్వులు జారీ చేయాలని ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. డిసెంబర్ నెల చివరినాటికి సమస్యలు పరిష్కారం కాకపోతే జనవరి నెల నుంచి ఉద్యమబాట పట్టేందుకు ఉద్యోగ సంఘాలు సిద్ధమవుతున్నాయని గురుకుల సంఘాలు పేర్కొంటున్నాయి సంబంధిత శాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ విషయాన్ని పట్టించుకోని తమకు న్యాయం చేయాలని ప్రకటనలో కోరుతున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే

◆ గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం ◆ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



**నిర్మల్, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్క రించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వ కంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటిక పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిం చడం జరుగుతుం దని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## ఓటు వేసి గెలిపించడం మీ బాధ్యత అభివృద్ధి నా బాధ్యత - ఎమ్మెల్యే బొజ్జు పటేల్




**జన్నారం, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం నా బాధ్యత అని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా జన్నారం మండలంలోని తొమ్మిది గుడిసెల పల్లె,కామన్ పెల్లి, కిష్టాపూర్, మహమ్మదాబాద్, రోటి గూడ, చింతగూడ, కలమడుగు, మురిమడుగు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల లోనే గ్రామాల్లో చాలా అభివృద్ధి జరిగిందని సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను అందజేశామని, ఇందిరమ్మ ఇల్లు రాని వారు నిరాశ పడవద్దని, రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు ప్రారంభం

– జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 8 ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధికారులు ఆదేశించారు. సోమవారం ఆయన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఇతర అధికారులతో కలిసి ఆవరణలో ఏర్పాటు చేసిన విగ్రహ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు జరగనున్న విగ్రహ ఆవిష్కరణను దృష్టిలో ఉంచుకొని రహదారులు–భవనాల శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. విగ్రహ స్థలాన్ని రంగుల పూలతో అలంకరించాలని, కార్యక్రమానికి వచ్చే వారికి త్రాగునీరు, టీ, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమానికి సుమారు 300 మంది విద్యార్థులు హాజరవుతారని, వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖలను కోరారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్నీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రహదారులు–భవనాల శాఖ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుము బిగించాలి





**వాంకిడి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** వాంకిడిలో ఘనంగా ధర్మ చక్ర పరివర్తన దీక్ష దివస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బహు జనుడు నడుము బిగించ వలసిన అవసరం ఉన్నదని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్ అన్నారు. సోమవారం స్థానిక జేత్వాన్ బుద్ధ విహార్లు నిర్వహించిన 69వ ధర్మ చక్ర పరివర్తన దీక్ష దివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్ పట్టణంలో భారత దేశంలోని దాదాపు 9 లక్షల మందితో బౌద్ధ దమ్మ దిక్షను తీసుకున్న అనంతరం 1960 డిసెంబర్ 8 న వాంకిడి మండల కేంద్రంలో బౌద్ధ దమ్మ దీక్షను ఇవ్వడం జరిగిందని, అప్పటి నుండి దీక్ష దివస్ ను మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం భారతీయ బౌద్ధ మహా సభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే మాట్లాడుతూ 1960 డిసెంబర్ 8 గురువారం రోజు మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా అప్పటి భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు శ్రీహరి దేవాజి కోబ్రాగడే వాంకిడిలో మొదటిసారి బౌద్ధ దమ్మ దీక్షను ఇవ్వడం జరిగిందని అన్నారు. దీక్ష అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అనేక గ్రామాలలో బౌద్ధ దమ్మ దీక్షను ఇవ్వడంతోపాటు ప్రచారం కూడా చేయడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయపురి, కార్యదర్శి రోషను ఉప్రే, సమాజ అధ్యక్షులు రాజేశ్వరి ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజీ జాడే, సిద్ధార్థ వయువజన మండలి నాయకులు దీపు, స్వాగత్, హేమంత్, ప్రకాష్, జీవన్, రాకేష్, లహను, భీమ్రావు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్ల అందజేత



**మందమర్రి టౌన్ డిసెంబర్ 8 ప్రజా జ్యోతి :** మందమర్రి : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో నాసా ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపుగా నాసా ట్రైనింగ్ కిట్లను సోమవారం శ్రీ చైతన్య పాఠశాలలో ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు అంతరిక్ష శాస్త్రంపై అవగాహన కల్పించేందుకు నాసా తరపు ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ వెల్లడించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, “గ్రామీణ ప్రాంతాలకు చెందిన పిల్లలు అంతరిక్ష పరిశోధన రంగంలో ముందుకు రావటం ప్రశంసనీయం. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి” అని అభినందించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నాసా కార్యక్రమంలో ఎంపిక కావడం పాఠశాలకే గర్వకారణమని, మరిన్ని విద్యార్థులను సైన్స్ రంగం వైపు ప్రోత్సహించే ప్రయత్నాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ బి నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రమేష్, అకాడమీ కే రవికుమార్, ప్రైమరీ ఇంచార్జ్ ఎస్ సునీత, ప్రైమరీ ఇంచార్జ్ ఏ తిరుమల, నాసా ఇంచార్జ్ అతిథి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలి

మంచిర్యాల ట్రాఫిక్ ఎస్ఐ.రాములు




**మంచిర్యాల, 8, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** పోలీసులుగా తమ ఉద్యోగం ధర్మంగా చేస్తున్న పనులకు అన్ని రకాల వాహనదారులు అలాగే ప్రజలు పూర్తి సహకారం అందించాలని ట్రాఫిక్ ఎస్ఐ రాములు విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ ఓవర్ బ్రిడ్జి కాలేజీకి వెళ్లే మూలమలుపు వద్ద, ఓవర్ బ్రిడ్జ్ అండర్ బ్రిడ్జి వద్ద సోమవారం పోలీసులు తనిఖీలు చేశారు. బ్రిడ్జి అవతల వైపు హమాలివాడ, శ్రీరాంపూర్, సిసిసి ప్రాంతాల నుంచి ఓవర్ బ్రిడ్జి మీద నుంచి మంచిర్యాలకు హెల్మెట్ ధరించకుండా వస్తున్న ద్విచక్ర వాహనాలైనా స్కూటీలు, ఇతర వాహనాలను ఆపుతూ తనిఖీలు చేశారు. అదేవిధంగా కాలేజ్ వైపు నుంచి, అలాగే మంచిర్యాల నుంచి ఓవర్ బ్రిడ్జి మీదుగా వెళ్లే అటు వైపు వెళ్ళే వారిని కూడా ఆపి తనిఖీలు చేశారు. చట్టం ప్రకారం హెల్మెట్ ధరించకుండా ఉన్న వారికి అక్కడి కక్కాడే ఆన్లైన్లో జరిమానాలను పేట వారి మొబైల్ లకు చలాన్ లను పంపించారు. అదేవిధంగా తాగి నడుపుతున్న వారిని కూడా గుర్తించి వారికి కూడా టెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాములు మాట్లాడుతూ, తమ ఉద్యోగ ధర్మంలో భాగంగా సిఐ సత్యనారాయణ పర్యవేక్షణలో ఆథ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకుండా వచ్చేవారిని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, అదేవిధంగా మద్యం సేవించి నడపవద్దని కోరారు. ఈ రెండు కారణాలతో ప్రమాదాలకు గురి అవుతూ ప్రాణాలను కోల్పోవద్దని, తీవ్రంగా గాయపడి మానసిక క్షోభతో జీవితకాలం బాధలు పడవద్దని ప్రతి ఒక్కరికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాల్లో వాహనదారులు కావచ్చు ప్రజలు కావచ్చు ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని, వారు ఇబ్బంది పడవద్దు తమను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఎక్కువగా యువత ఈ రెండు కారణాలతో తనిఖీల్లో తమకు దొరుకుతున్నారని ఎన్ని సార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా కొంత మంది అవే తప్పు చేస్తున్నారని, వారి తల్లితండ్రులు వారి పిల్లలకు ఇలాంటి విషయాల్లో నచ్చజెప్పి తీ మంచిదని సలహా ఇచ్చారు. కొందరు వాహనదారులు ఇలాంటి సందర్భంగా పోలీసులను చూసి సందుల్లో గొందుల్లో పారిపోవడానికి ప్రయత్నిస్తూ కూడా ప్రమాదలకు గురి కావద్దని అన్నారు. ఈ వాహన తనిఖీలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## భాజపా సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

– భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల, 8, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో జరుగబోతున్న సర్పంచ్లను భాజపా అభ్యర్థులను గెలిపించాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఓటర్లను కోరారు. వీరిని గెలిపించడం ద్వారా కేంద్రం నుంఛి అధిక నిధులు సాధించడానికి వీలు పడుతుందని తెలిపారు. అయన మాట్లాడుతూ, సోమవారం చెన్నూరు మండలంలోని పలు గ్రామాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తో కలిసి పర్యటించిన అనంతరం కిష్టంపేట గ్రామంలో పర్యటించారు. గతంలో సంకారం గ్రామంలో అటవీ ప్రాంతంలో ఇద్దరు పిల్లలు రహదారి మరిచి మరణించిన సంఘటనకు ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి చెన్నూరు నుండి బుద్ధారం వరకు ప్రధానమంత్రి సడక్ యోజన కింద తారు రోడ్డు నిర్మాణం జరిపించారని ఈ విషయాన్ని చెన్నూరు మండల ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. 6 గ్యారంటీల పేరిట రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మోసం చేసిందని, కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కిసాన్ సమ్మాన్ నిధి క్రింద మూడు విడతల్లో 6 వేలను క్రమం తప్పకుండా అందించి రైతులకు బాసటగా నిలిచిందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎకరానికి 15 వేలను మాత్రమే ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి దగా చేసిందని ఈ విషయాలను గుర్తుంచుకొని ప్రజలు స్పందించాలని ఆయన కోరారు. ప్రస్తుతం గ్రామాల్లో వెలుగుతున్న వీధి దీపాలు సైతం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి స్వచ్ఛభారత్ పథకం కింద అందించిందని, ఇంకా రానున్న రోజుల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులు ప్రజలకు పారదర్శకంగా ఇచ్చే అవకాశం ఉంటుందని ప్రజలు ఈ మేరకు బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రత్న లక్ష్మీనారాయణ రెడ్డి మండల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏతం శివకృష్ణ కోటపల్లి మండలం మాజీ అధ్యక్షులు మంత్రి రామయ్య గారు కిష్టంపేట సర్పంచ్ అభ్యర్థి జిమ్మిడి రాజక్క. జిమ్మిడి రాజారామ్ ముంజం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# కోడ్ ఆఫ్ కండక్ట్ ద్వారా ఎలాంటి అపోహలకు దారి లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో అందరితో దూరంగా ఉండాలి

నోడల్ ఆఫీసర్ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఏ సునీత




**మంచిర్యాల, 8, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** కోడ్ ఆఫ్ కండక్ట్ ద్వారా ఎలాంటి అపోహలకు దారి లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలు సందర్భంగా అందరితో దూరంగా ఉండాలని నోడల్ ఆఫీసర్ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఏ సునీత వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు సోమవారం తెలిపారు . గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత జరిగే మండలాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము నోడల్ ఆఫీసర్ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఏ సునీత వైద్య సిబ్బందితో జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, దండేపల్లి, తాళ్లపేట్, వెంకట్రావుపేట్ లను ను సందర్శించినట్లు తెలిపారు . ఆయా కేంద్రాలలో పోలింగ్ స్టేషన్లో పనిచేసే వైద్య సిబ్బందికి ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు ఫస్ట్ ఎయిడ్ కిట్టులను అందజేయడం జరిగిందని, అదేవిధంగా అత్యవసర మందులను, 108 సర్వీసులను ఆయా కేంద్రాలలో ఉంచడానికి సిద్ధం చేశామన్నారు. ఈ కేంద్రాలలో ఆరోగ్య సిబ్బంది ఆరు గంటలకి రిపోర్టు చేయాలని, యూనిఫామ్ లో ఉండాలని, వైద్య శిబిరంలో ఉపయోగించే మందులను తీసుకొని వెళ్లాలన్నారు . అదే విధంగా నాలుగు క్లస్టర్ల రూపంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లకు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. జిల్లా టీం ఈ సందర్భంగా వారికి అవగాహన కలిగించడం జరిగిందని, అదేవిధంగా మందుల కిట్టులను సిద్ధం చేసుకుని అందరికీ ఇవ్వడం జరిగినదన్నారు . ఈ కార్యక్రమంలో ప్రశాంతి డిపిఓ,వెంకటేశ్వర్లు సిహెచ్ఓ, వెంకటేశ్వర జిల్లా మాస్ మీడియా అధికారి, లక్ష్మణస్వామి హెచ్ఈఓ, వైద్యులు, వైద్య సిబ్బంది ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి భారీగా బిఆర్ఎస్ లో చేరికలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

హనుమకొండ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08, (ప్రజా జ్యోతి): పరకాల నియోజకవర్గంలోని టిఆర్ఎస్ బలం భారీగా పెరిగింది. సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెంతల సువర్ణకు భారీగా మద్దతు లభించింది.





సుమారు 50 మంది మహిళలు, సొసైటీ డైరెక్టర్ గోపతి రాజకుమార్, మాజీ ఉప సర్పంచ్ గోపతి సారంగం, పలువురు కాంగ్రెస్ నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సువర్ణను అధిక మెజారిటీతో గెలిపించాలని, అధికార దుర్వినియోగానికి తావుండదని చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. దామెర



మండలం 5వ వార్డు బీజేపీ అభ్యర్థి వంగ నాగరాజు, 3వ వార్డు స్వతంత్ర అభ్యర్థి హరీష్ బీఆర్ఎస్‌లో చేరారు. చల్లా ధర్మారెడ్డి వారిని కండువా కప్పి ఆహ్వానించారు. పెంచికలపేటకు చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంథపెల్లి ప్రసాద్, సర్పంచ్ అభ్యర్థి మిరియా తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేకపోవడంతో స్వచ్ఛందంగా పార్టీ విడిచినట్లు తెలిపారు. చౌళ్లపల్లి మాజీ ఎంపిటిసి బొమ్మగాని భాగ్య రవి గౌడ్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

మొదటిపేజీ తరువాయి..

ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

**టిడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రికకు అనుబంధ సంఘం కాదు**

**గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు**

**త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు**

**వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య,సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హెూటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. టిడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘాన్ని తమది అన్నట్లుగా చేస్తూ జరుగుతున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు, అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘ బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టిడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యుజే నిరంతరం పోరాడుతోందని అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా, పూర్తిస్థాయి స్వతంత్రతతో టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు.

గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు. ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వేతన భద్రత, వృద్ధాప్య పెన్షన్, అక్రెడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో భాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, పాల్వాయి జానయ్య, రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# సిద్ధరామయ్య ఎన్నికపై సవాల్

మొదటిపేజీ తరువాయి..

ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది. కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది. ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఇక్షచి నోటీసులు ఇచ్చింది.

# మావోయిస్టులకు మరో దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

సభ్యుడు రాంధెర్ కూడా ఉన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలిపిన ఎంఎంసీ జోన్‌లో రాంధెర్ కీలకంగా పని చేస్తున్నారు. మావోయిస్టు అగ్రనేత శీఘ్రనేత మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఎంఎంసీ బాధ్యతలన్నీ రాంధెర్ చూసినట్లు పోలీసులు వెల్లడించారు. తాజాగా లొంగిపోయిన రాంధెర్‌పై రూ.3 కోట్ల రివార్డు ఉందని పోలీసులు ప్రకటించారు. రాంధెర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నక్సల్ క్రియాశీలతను గణనీయంగా తగ్గిస్తుందని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవలి నెలల్లో వివిధ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతుండటం గమనార్హం. మావోయిస్టు నాయకత్వంలో అంతర్గత విభేదాలు, భద్రతాదళాల ఆపరేషన్ల కఠినతరం, ప్రభుత్వ పునరావాస పథకాలు వంటి పరిణామాలు పెద్ద సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటుకు కారణమైనట్లు అధికారులు అభిప్రాయపడ్డారు.



# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

మొదటిపేజీ తరువాయి..

రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమాతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్



మొదటిపేజీ తరువాయి..

ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ఫైనాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967